
మిసిమి
మాసపత్రిక
అక్టోబర్, 1991
వెల రూ.3/-

## Pushkin's erotic poem published

A Dutch literary journal has published what it claims is the first-ever printed version of an erotic poem by the 19th century Russian writer Aleksandr Pushkin, reports AP.

"Barkov's Ghost" is the tale of a renegade Russian orthodox priest who suffers from impotence while trying to have sex in a brothel and later in a convent in St. Petersburg. He is cured by the ghost of Ivan Barkov, a 16th century Russian poet who had written sexually explicit verse.

The poem had never before appeared in print because of restrictions on sex literature in Czarist Russia and later the Soviet Union, Peter Verstegen; editor of the journal, Second Round, said on Thursday.

"Pushkin is such a great poet that we feel that anything of his that comes to light, of whatever character, should be published," said Verstegen. The summer issue of the quarterly carries the poem in Dutch and in Russian.

Mr. Verstegen said the poem had been known only to a small number of Russian experts since its composition around 1815, when Pushkin was in secondary school in St. Petersburg, now Leningrad.

## It's just an urge, you know

The case of an accused prostitute who says she just can't control her sex drive and her police officer husband charged with being her pimp has turned into a huge legal tangle that Florida can't stop laughing about, reports Reuter.

Kathy Willets plans to plead innocent to prostitution by reason of nymphomania. She says an anti-depressant prescription drug made her sex-crazy. Her husband wasn't a pimp, the couple says. He was just worn out.

The Fort Lauderdale woman gave new meaning to the term "sex drive" when she told a national television show that just motoring on Florida's high-speed freeways gives her orgasms.

Meanwhile, local entrepreneurs are selling bawdy T-shirts, and buttons that say "I'm not on the list," a reference to her notorious roster of alleged clients.

Lawyers for about 50 "John Does"-the U.S. term for legally unknown-went to a State appeals court yesterday in an attempt to keep the client list out of the public's clutches.

Willets, a voluptuous blonde partial to pink lipstick, is accused of servicing up to eight paying customers a day in the kingsized fourposter bed in the couple's upper-middle-class suburban home.

She says she is not a prostitute. She says she is a typical housewife except that she needs constant sex.

# మిసిమి

***"All that we are is the product of what we have thought," is "We are what we think."*** **– Dammapada.**

సంపుటి 2 అక్టోబరు 1991 సంచిక 27

విషయసూచిక

స్వామినీన
ముద్దు నరసింహ నాయుడు – శాండిల్య

కల్పనలో కనుమరుగవుతున్న
శకుంతల – డా॥ వి.వి.యల్. నరసింహారావు

విశ్వనాథవారితో
మధురవాణి – పురాణం సుబ్రమణ్య శర్మ

తాంత్రిక యోగం సుఖంగా
మోక్షం యిస్తుందా – డా॥ ఎన్. ఇన్నయ్య

ప్రేమ పురాణం – అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి

వార్షిక చందా రూ.40/-

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Ifterkar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20. Ph. 64220, 64337.

**Editorial NEST**
B-15, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 034. Ph. 247717

# PERESTROIKA

*"....History is made in such a way that the final result always arises from conflicts between many individual wills, of which each again has been made what it is by a host of particular conditions of lie. Thus there are innumerable intersecting forces, an infinite series of parallelograms of forces which give rise to one resultant-the historical event...."*

*- Letter from Engels to Joseph Block.*

That the world has escaped a return to the cold war by the skin of its teeth speaks as much of the inanity of the Soviet leadership as of the perversity of American policy-makers who will readily find another hundred billion dollars for a renewed arms race, even after all that has happened, and crib endlessly.

The new class are the children of *perestroika*. Estimates place their numbers at 'tens and thousands' though official figures are not available. According to a recent calculation put out by *Moscow News,* one of the hottest selling independent weeklies here, there are approximately 2,500 millionaires in Moscow alone.

But economists like Prof. Nodari Simonia of the Institute of World Economy and International Relations, a recognised think tank here, believe their numbers could be three or four times higher.

Tailpiece

Why is Dr (Mrs) Najma Heptulla such a good presiding officer of the Rajya Sabha? Answer overheard in Cenral Hall: Because her doctorate is in zoology.

# భారతాకాశాన

# తొలి హేతువాద సూర్యుడు

# స్వామినీన ముద్దు నరసింహ నాయుడు

నేను చదివిన పుస్తకం
శౌండిల్య

'హిత సూచని'
హితకారిణి మండలి, రాజమండ్రి

ముద్దు నరసింహం 1856లో మరణించారు. ఆయన కుమారుడు స్వామినీన రంగయ్య, 1859 నుంచి న్యాయశాఖలో వుద్యోగిగా వున్నారు. ముద్దు నరసింహంగారు 1848లో సెకండు క్లాసు డిస్ట్రిక్టు మునసబుగా పనిచేశారు. 1848–1852 దాకా రాజమండ్రిలో పనిచేసి 1853లో ఫస్ట్ క్లాసు డిస్ట్రిక్ట్ మునసబుగా ప్రమోటు అయి సీతానగరంలో నియంపబడినారు. 1853 నాటికి హితసూచని అచ్చు వేయించడానికి సిద్ధంగా వుంది.

ముద్దు నరసింహంగారు వీధిబడిలో తెలుగు చదువుకున్నాక ఎక్కడో నవుకరీలో చేరి కోయంబత్తూరు వెళ్ళి వుంటారు. ముద్దు నరసింహం గారు తెలుగువారు విజ్ఞానవంతులు అవడానికి చేసిన సూచనలు అన్ని 1853లోనే చేశారు.

స్వామినేని వారి దుబాషీతనం 1792 నుంచి మొదలయి వుంటుంది. ఆయన అనగా నరసింహంగారు సుమారు 1792లో జన్మించి వుండవచ్చునని ఆరుద్రగారి అంచనా. అప్పుడు ఇంగ్లీషు స్కూలు కుంభకోణం దగ్గర తప్ప మరెక్కడా లేదు. నరసింహంగారు కుంభకోణం ఇంగ్లీషు స్కూల్లో చదువుకున్నారు.

పూర్వం మరాఠీ దండులు వచ్చి దోపిడీలు దొంగతనాలు హత్యలు చేసి బీభత్సాలను సృష్టించే వారట. ఒంగోలు దగ్గర ఒక వివాహానికి వెళ్ళినపుడు నాయుడుగారు తలుపుచాటున నక్కి కత్తిపట్టుకుని ఏడుగురు దోపిడీదారుల తలలు నరికి శవాలు వీధిలో పారేశారట. పిదప వీధిలోకి వచ్చి పొరుగువారికి ధైర్యం చెప్పి మరాఠీ దండును తరిమి వేశారట.

ఒక పర్యాయం రాజమండ్రిలో నాయుడు గారు వ్యాహ్యాళికి వెళ్ళినపుడు సీతమ్మచెరువు ప్రాంతాన ఒక యెలుగు వచ్చి మీద పడిందట. కూడా వున్న కలెక్టరు పారిపోయాడు. ముద్దు నరసింహం గారు కత్తిదూసి ఎడమచేత్తో ఎలుగు ముట్టె పట్టుకుని దానిని నరికివేసి కత్తి ఆకులతో తుడుస్తూ వుండగా వూరిలో జనాన్ని పోగుచేసుకుని కలెక్టరు వచ్చాడట.

ఈ విధంగా నరసింహంగారు తెల్లదొరల ప్రశంసలకు పాత్రులయ్యారు.

1862లో మద్రాసు జ్యోతిష్కళానిధి ప్రెస్సులో అచ్చయింది. ఆ పుస్తకం రాసినది స్వామినీన ముద్దు నరసింహ్మం నాయని గారు. ఆయన రాజమహేంద్రవరం జిల్లా ఫస్టు క్లాసు డిస్ట్రిక్టు మునసబుగా వుండే వారని, ఆయన తదనంతరం రాజమహేంద్రవరం జిల్లా ఆక్టింగ్ గవర్నమెంటు వకీలుగా పనిచేసిన రంగప్రసాద్ నాయనివారు ఆ వ్యాస సంకలనాన్ని ముద్రించారు. ఆయన జీవిత కాలంలో అచ్చుపడని ఆ గ్రంథం 1855లో ముద్దు నరసింహం గారు చనిపోయాక 1862 జూలైలో మద్రాసులో అచ్చయింది. ఫస్టుక్లాసు మునసబుకి రు. 140 + 85 = రు. 225/– జీతం వచ్చేది. థర్డు క్లాసు మునసబుకి రు. 100 + 60 = రు. 160/– జీతం వుండేది. ఈ పుస్తకానికి శ్రీరస్తు అని చెప్పాక భగవన్నుతిగా శ్రీమతే జగన్నాథాయనమః అన్నారు. గనుక పూరి జగన్నాథానికి చెందిన సంప్రదాయం (గౌరాంగుని చైతన్య మత సంప్రదాయం) గా భావించవచ్చు. రామానుజ మతం, అద్వైతం అంత కంటె కాదు. ఈ లోకంలో సకల శ్రేయస్కర సాధనాలలో సుగుణ వివేక సంపదలు కలవారికి చర్చించదగిన అనేక విషయాలు వున్నప్పటికీ, వాటిలో కొన్ని విషయాలు ముఖ్యమైనవి, ఆవశ్యకమైనవి. వచన రూపంగా రచించి యీ హితసూచనిలో పొందుపరచారు.

అంతేగాక ప్రజలకు సుబోధకమగునట్లు వాటిని అచ్చు వేయించాలని సంకల్పించారు. వీరి కుటుంబ మూల పురుషుని పేరు '' స్వామి నీడు'' అయివుండవచ్చు. మొదట్లో ముద్దు నరసింహం గారు యీ హిత సూచనిలో వ్యాసాలు వారి కుటుంబ సభ్యుల నుద్దేశించి వ్రాసి వుంటారు. తరువాత పుస్తకం వేసే సమయానికి ''హిత సూచని'' హిందూ సమాజానికి పూర్తిగా అన్వయింపదగినదిగా మారింది. కాని యిందలి సంస్కరణలు మార్పులు ఆది వెలమ సమాజాన్ని ఉద్దేశించినవే అయి వుంటాయి. స్వజాత్యుద్ధరణకు కంకణం కట్టుకున్న వీరు ముందుగా మార్పు తమ జాతివారిలో రావాలనుకోవడం సహజం. అయితే వీరి సూచనలు సలహాలు యితర కులాలవారు అనుసరింప దగినవే అయినా అగ్రకులస్థులైన బ్రాహ్మణులు వైశ్యులు మొదలైనవారు 'హిత సూచని'ని గుర్తించి వుండరు. అందుకే మరల వీరేశలింగం అవతరించి సంఘ సంస్కరణ పతాకాన్ని చేబూనవలసి వచ్చింది. బ్రాహ్మణ సంఘాన్ని మళ్ళీ వీరేశలింగం వచ్చి పెద్ద ఎత్తున సంస్కరించవలసిన అవసరం వచ్చింది. ఈ విషయాలన్నీ పునః పరిశీలించాలి. ఇంగ్లీషు చదువులు ఉద్యోగాలు మనుషుల ఆలోచనలను మార్చివేశాయి. ఇవేవీ అంటని సమాజం యథాతథంగా వుంది. ముద్దు నరసింహంగారు ముందుగా యీ పుస్తకంలో చెప్పబడిన సంగతులు ఏవైనా ప్రచారం చేశారా, ఎవరికి తెలుసుకోవలసివుంది. పైగా అప్పట్లో పుస్తకాలు చేయడమువేరు అంటే గ్రంథకర్తృత్వము వేరుగాను, పుస్తకాలు వ్రాసే పని లేఖకత్వము వేరుగాను వుండేది.

ఈ హితసూచనిని నాయుడుగారు కొన్ని ప్రమేయాలుగా విడగొట్టారు. ప్రమేయము అనేది బహుశా – ఛాప్టర్ వంటిది కావచ్చు. ఈ హిత సూచని కొన్ని భాగాలుగా విడదీసి, విద్యా ప్రమేయము, వైద్య ప్రమేయము, సువర్ణ ప్రమేయము, మనుష్యేతర జంతు సంజ్ఞా ప్రమేయము, రక్షః ప్రభృతి ప్రమేయము, మంత్ర ప్రమేయము, పరోక్షాది జ్ఞాన ప్రమేయము, వివాహ ప్రమేయము మొత్తం ఎనిమిది భాగాలుగా చేశారు. ఒక్కొక్క వ్యాసంలో ఒక విషయాన్ని విశదంగా చెప్పారు.

ముఖ్యంగా వివాహ ప్రమేయంలో ముద్దు నరసింహం నాయుడు గారు చెన్న పట్టణములో వుండే 'ఆది వెలమ వారనే మా బంధు జాతము' వారికి కొన్ని చర్చలతో ఒక ప్రశ్న

పంపించారు. అప్పటికి బ్రాహ్మణులలోను కోమట్లలోను పూర్ణ వివాహ వయస్సు రాకుండా చిన్న పిల్లలకు పెళ్ళిళ్ళు చేసే ఆచారం వుండేది. అయితే బ్రాహ్మణులు యిలా చిన్న పిల్లలకు పెళ్ళిళ్ళు చేయటం చూసి మిగతా కులాలవారు కూడా చిన్న పిల్లలకు పెళ్ళిళ్లు చేయటం (పూర్ణ వయస్కులు కాకుండా) ఆరంభించారు. అమ్మాయికి పూర్ణ వయస్సు రాకమునుపే చిన్న పిల్లగా వివాహం చేసి దురదృష్టవశాత్తూ వరుడు నష్టపోతే ఆ పిల్ల పెద్దలు చేసిన తప్పిదానికి తిరిగి వివాహము లేకుండా దుఃఖము అనుభవిస్తూ వుండడము న్యాయమై యున్నదా అని తమ వారిని ప్రశ్నించారు నరసింహంగారు. వివాహాలు తల్లి తండ్రుల యిష్ట ప్రకారం జరిగింప బడుతున్నవి అని తెలుసుకున్నారు. పిల్లని పిల్లవాడిని కలిపేందుకు తిరిగే మధ్యవర్తులగు పురోహితులకు దక్షిణలు సంబంధం కుదిర్చినందుకు ముడతాయి. 'మదర్థం వరం వృణీధ్వం' అన్న మంత్రానికి 'నా కొరకు ఫలానా పురుషుణ్ని కోరవలిసినది' అని అడుగుచున్నది. అల్లాగే 'మదర్థం కన్యాం వృణీధ్వం' అని అబ్బాయి చేత చెప్పిస్తున్నారు. దీనికి కన్యావరణములు అని దక్షిణలు యిప్పిస్తున్నారు. ఇవి కన్యావరుల పరస్పరేచ్ఛను ధృవపరచవు. బ్రాహ్మణులకు పదియేళ్ళలోపే విధాయకమని చెప్పినారు. ఆ తర్వాత రజస్వలానంతర వివాహం వలన నరకం ప్రాపిస్తుందని చెప్పారు.

నాయుడు గారి ప్రశ్నలకు జవాబు వ్రాస్తూ భగవంతుని అనుజ్ఞ లేకుండా గడ్డి పరక కూడా కదలలేదు. అందువలన కర్మవశాత్తూ సంభవించే వాటిని తప్పించడం ఎవరి తరం కాదని జవాబు వ్రాశారు. వివాహ విషయమై తతిమ్మా బాలికలకు కలిగే హక్కు బ్రాహ్మణ బాలికలకు లేకపోవడం విచారకరం అన్నారు నాయుడుగారు. ఎనిమిది యేళ్ళ చిన్నది కన్య, తొమ్మిది ఏండ్ల చిన్నది రోహిణి అనీ పదియేళ్ళ పిల్లను గౌరి అని పిలిచేవారు. పది యేండ్లకు మించిన బాలికను రజస్వల అనే వారు. లోకులకు భక్తి కలిగించడం కోసం యీ రకంగా చెప్పారు కాని నిజానికి పరలోకమందలి ఫలితాలు నమ్మదగినవి కావని నాయుడుగారి నిర్వచనం. ఋతుస్నాతయైన చిన్నదాన్ని దానము చేస్తే పూర్ణ కన్యాదానమవుతుంది. కాని ఎనిమిదో సంవత్సరాన కాదని నాయుడుగారి అభిప్రాయం.

(కొందరు ఎనిమిది సంవత్సరములు వచ్చిన చిన్నది గౌరి అని, తొమ్మిది సంవత్సరములు వచ్చినది అగ్నిక అనీ, పది సంవత్సరములు వచ్చినది కన్యా అని పన్నెండో సంవత్సరము వచ్చినది వృషలి అని పేర్లు పెట్టినారు) భగవంతుని ఆజ్ఞ లేకుండా గరిక పోచ కూడా కదలలేదని చెప్పడం లోని ఉద్దేశము భగవంతుడు సర్వవ్యాపి అనిగాని పురుషయత్నము, చేయగూడదని కాదు. ఈ రకంగా నాయుడుగారు పై మిత్రులకు తిరిగి జాబు రాశారు. అప్పుడు వారు దానికి జవాబు రాయలేదు. బుద్ధిమంతులైన జనులు నలుగురికీ తెలియాలని నాయుడుగారు దీనిని ప్రచురించాలని వుద్దేశించారు. కన్యాశుల్కాన్ని నిరసిస్తూ యీ సొమ్ము తీసుకుని వరుల యోగ్యతలు చూడకుండా వివాహం చేసే ఆచారాన్ని నాయుడుగారు తీవ్రంగా నిరసించారు. ఇందువలన ఏర్పడే వితంతు సమస్యను పూర్తిగా చర్చించి విధవా పునర్వివాహ ముదాకా నాయుడుగారు హితసూచనిలో ఆర్గ్యుమెంటు పొందుపరచారు. బ్రాహ్మణులలో కూడా కన్యాదానం అయిన (వివాహ) సమయంలో – పెండ్లి కుమార్తెను భర్త గృహానికి (కాపురానికి పంపడం) ఆరోజు మొదలుకొని వధూవరులు ఏక శయ్యాగతులు కావలసినదనీ చెపుతారు. కాని మరి నాలుగు దినాలు బ్రహ్మచర్యం పాటించవలసినదిగా కోరుతూ 'కన్యా వరుల మధ్యకు గంధర్వునికి ప్రతిగా మంత్రపూతమయిన ఒక వస్తువును ఉంచేవారు. నాలుగో

రోజున గంధర్వుణ్ని ఉద్వాసన చేసిన తరువాత గర్భాదాన మంత్రాలు చదివి తర్వాత తంతు నిర్వహించే వారు. వీటన్నిటినీ బట్టి చూస్తే రజస్వల అయిన కన్యకే వివాహము చేయాలి అని పూర్వం చక్కగా వున్నట్లు కనుపిస్తుంది అని నాయుడు గారు అంటారు. వివాహంలో పరస్పరేచ్ఛ ప్రధానంగా వుండాలి. అది తగ్గి కోమట్లలో బ్రాహ్మణులలో మిగతా పెద్దల యిష్ట ప్రకారం వివాహం జరిపించే ఆచారం వచ్చింది. ఇది మంచిది కాదు (రజస్వల కాకమునుపే వివాహము చెయ్యాలి. అలా కాకుండా రజస్వల అయితే ఆ పిల్ల తాలూకు తల్లితండ్రులు తోడపుట్టిన వారితో సహా నదీప్రవేశం చేయాలిట). యవ్వనవతికి పతి చనిపోయిన సందర్భంలో పునర్వివాహం కూడదనే అన్యాయాన్ని (స్త్రీలకు ప్రత్యేకంగా జరిగే అన్యాయాన్ని) నాయుడుగారు ప్రతిఘటించారు. స్త్రీ పునర్వివాహ ప్రసక్తితో నాయుడుగారు హితసూచనిని ముగిస్తూ – బుద్ధిమంతులైన వారు చర్చించి మంచి సంగతులను చేర్చవచ్చునని సెలవిచ్చారు. (కాని వీరేశలింగం గారు స్త్రీ పునర్వివాహ వుద్యమాన్ని తలపెట్టినప్పుడు పెద్ద ఎత్తున తిరిగి ఉద్యమం నిర్వహించవలసి వచ్చినది. నాయుడుగారి నుంచి పంతులుగారి వరకు జరిగినది ఒక పెద్ద సంఘ సంస్కరణ మహోద్యమమని చెప్పక తప్పదు).

గ్రంథములలో సత్యగుణాన్ని ముఖ్యంగా గ్రహించాలి. విద్యార్థులకు చదువు చెప్పేవారు నీతియుక్తులను ఏర్పరచి విద్యార్థులకు కనుపరుస్తూ నుండవలసినది అని విద్యా ప్రమేయంలో చెప్పారు. ఇది వ్యవహారిక భాషలో వ్రాయడం గుర్తించాలి. సుమారు 1856 నాటికి వచన రచన లేదు. వచన రచనము లేనప్పుడు 'పంక్చుయేషన్' వుండదు గదా. వాక్యములు అలా సాగిపోతూ ఎక్కడికక్కడ మనమే విరామం ఏర్పరచుకోవాలి. మనుష్యులు నేర్చుకోవలసిన శాస్త్రములు అనంతములుగా వున్నాయి. జీవిత కాలమేమో స్వల్పము. అందుచేత మనుష్యుడు వివేకంతో క్షీరనీర న్యాయ ప్రకారం విషయాలను గ్రహించాలి అని చెప్పారు. గ్రంథము యుక్తియుక్తంగా వుంటేగాని అంగీకరించ తగినది కాదు. ఒకవేళ వాస్తవం కాకపోయినా నీతిని యుక్తిని చెప్పడానికి రచించిన పక్షంలో రచన చేయవచ్చును. కాని తనకే తెలియని వాస్తవం కానిది లోకానికి ఉపయోగించనిది అసందర్భమైనటువంటిది వాస్తవమైనదిగా కనుపడేటట్లు రచించ కూడదు. గ్రంథములు చదువుకునే వారికి సులభంగా వుండేలా రచించాలి. హిందువులలో ఒక్క సంగీతంలో తప్ప మిగతా శాస్త్ర విషయాలు చెప్పడానికి గ్రంథములు వచనంలో లేవు, అన్నీ ఛందోబద్ధమైన రీతిలో రచింపబడి వున్నాయి. ఛందస్సు తెలుసుకోవడానికి అనవసరంగా శ్రమపడాల్సి వస్తుంది. బాలురు విద్యాభ్యాసము చేయించడానికి ఛందోబద్ధమైన శాస్త్ర గ్రంథాలు పనికిరావు. తెలుగు గ్రామరు వంటిది పిల్లలకు వీలుగా అచ్చు వేయించాలి. లెక్కల పుస్తకము వేయించాలి. వైద్యము ఆరోగ్యమునకు సబంధించిన పుస్తకములు వ్రాయించాలి. నీతిని బోధపరచవలసినది. భూగోళ గణితశాస్త్రములు వ్రాయించాలి. ఇంగ్లీషులో వుండే జాగ్రఫీ, జామిత్రి, ఎరిథ్మెటిక్, ఎస్ట్రానొమ్మి, పిలాసఫి, ఎనాటమి యిటువంటి పుస్తకాలను దేశ భాషలలోనికి తర్జుమా చేయించాలి. ఇంతేగాక ఉత్తర ప్రత్యుత్తరములు, లౌకిక వ్యవహారమునకు సంబంధించిన కాగితాలు లెక్కలు వ్రాయించడము అభ్యాసమున చేయించాలి. ఇవన్నీ స్త్రీలు చదవడమునకు లాయకీ వుండేలాగున వ్రాయించాలి. స్త్రీలు యీ విషయాలన్నీ నేర్చుకోవాలని నాయుడుగారు ఆశించారు. భూగోళశాస్త్రము మొదలైనవి మగ పిల్లలకు నేర్పించడము కొరకు భాషాంతరముల యొక్క అభ్యాసమున్ను చేయించాలి. ఈ ఏర్పాట్లు మగపిల్లలకు చెప్పించడము కోసం ధనవంతులు ధర్మబుద్ధి గలిగిన వారు

పాఠశాలలు ఏర్పాటు చేయాలి. వైద్యశాస్త్ర సంబంధమైన గ్రంథములు విడిగా వ్రాయించాలి. విద్యార్థులు చూచుకొనుటకు (రిఫరెన్సు) యింగ్లీషు భాష నుండి చాలా గ్రంథములు తెలుగులో వ్రాయించాలి. విద్యార్థులు చూసుకునే నిమిత్తం పాకశాస్త్రము తాలూకు గ్రంథము సంస్కృతము మొదలైన యితర దేశభాషల నుండి ఎత్తి వ్రాయించాలి. ఒక కూటమి వారు (ఏర్పడిన బుద్ధిమంతుల సంఘము) యీ పుస్తకాలను చేయించాలి అని నాయుడు గారి ఆశయము.

నాయుడుగారు యీ వైద్య ప్రమేయము ద్వారా సరిగా శాస్త్ర జ్ఞానము లేక వైద్యం చేసేవారి బారి నుంచి రోగులను కాపాడే వుద్దేశంతో కొన్ని సంగతులు వ్రాశారు. శాస్త్ర విహీనుడైన వైద్యుడు రోగి పాలిటికి యమదూతతో సమానుడని అన్నారు. తరువాత వారు వాడకం చేసే వస్తువుల గుణ దోషాలను తెలియని వారై వున్నారు. రస విషాదుల వైద్యము కన్న మూలికా వైద్యము శ్రేష్ఠమని వాదుక. ప్రతి దానికి లంఘనము చేయించే విధానాన్ని నాయుడుగారు వ్యతిరేకించారు. రోగికి ఆహారేచ్ఛ లేకపోయినపుడు తప్ప లంఘనము వుంచడము న్యాయముగా కనపడదు అని వ్రాశారు. రోగులను కఠిన చికిత్సలచేత బాధించ డము ఘోరకృత్యముగా నాయుడుగారికి తోస్తున్నది. హిందూ వైద్యులు చాలామంది లంఘనము వుంచే దురాచారమునకు పాల్పడి రోగులను విశేషంగా బాధిస్తూ వున్నారు. ప్రతి విద్యార్థికి చికిత్సా సంగ్రహమున్ను శరీరశాస్త్రము చెప్పించాలి. సమర్థులైన విద్యార్థులకు ఔషధములను గురించి చికిత్సల గురించి దేశభాషలలోను సంస్కృతములోను వున్న గ్రంథాలనుంచి ఎత్తి వ్రాయించాలి. విశేషించి సర్జరీ చెప్పించాలి. ఏయే దేశాలలో ఎటువంటి చికిత్సా విధానం వున్నదో విద్యార్థులకు తెలిసే లాగున అన్ని వైద్య గ్రంథాలు దేశభాషల్లోనికి పరివర్తనం కావాలి. శరీరతత్వంలో భోజన మజ్జనాదులలో భేదం వలన రోగాలు కలుగుతు న్నవి కాని, దయ్యములు మంత్ర ప్రయోగము వలన కలుగవని ప్రజలకు తెలియచెప్పాలి. వమన విరేచన జాడ్యము, మరిడి మహాలక్ష్మి అనే దేవత పూనడము చేత వస్తున్నదని ఆ దేవత గురించి జాతరలు ఉత్సవములు చెయ్యడము మొదలైన మూఢ నమ్మకాలను వ్యతిరేకిస్తూ విపులంగా చికిత్సా విధానము ఆజాడ్యముల గురంచి నాయుడుగారు వ్రాశారు. పథ్యం అనుపానాదుల గురించి విపులంగా వ్రాశారు. పథ్యం అనుపానాదుల గురించి చికిత్సా విధానం గురించి వ్రాశారు.

సువర్ణ ప్రమేయములో నాయుడు గారు స్పష్టంగా చెప్పదలచినది ఏమంటే – అసలు వస్తువులైన ఒక ధాన్యమును మరియొక ధాన్యముగా గాని ఒక జంతువును మరియొక జంతువుగా గాని ఏలాగున చెయ్యలేడో ఆలాగునే ఒక అసలు లోహమును మరియొక అసలు లోహముగా ఎప్పుడూ చెయ్యనేరడు. బుద్ధిమంతులైన వారు చాలా యోచిస్తే బంగారము చెయ్యడము అసాధ్యమని తెలుసుకొంటారు.

స్పర్శవేది అనేటువంటిది ఎవరూ చూచి వుండలేదు, లేదు. దాని స్పర్శవలన ఇనుము బంగారం అయ్యేది నమ్మజాలము. శంకరాచార్యులవారు యాడిగ వానికి సువర్ణముఖి అనే విద్య నేర్పినట్టు ఆందువలన శాళానకాసులనే బంగారు కాసులు ముద్ర వేయించినాడనీ యిటువంటివి నమ్మతగినవి కావు. ముద్రణాధికారము దేశాధిపతులకు వుండేది గాని ఎవరు పడితే వారు వేయించేది కాదు.

మనుష్యేతర జంతు సంజ్ఞా ప్రమేయము అనే భాగంలో మనుష్యులు గాకుండా జంతువులు ఒక దానితోనొకటి సంప్రదించడమునకు భాషలు వాడుతాయని నమ్ముతున్నారు. ఇది నిజము కాదు. భాష యుక్తి యుక్తములైన సంగతులచేత నేర్పబడవలసినదై యున్నది. గనుక న్యాయగ్రాహకమైన బుద్ధి వుంటేగాని భాషను గ్రహించడానికి రచించడానికి వీలులేదు. అటువంటి కథలను నిజమైనవిగా జరిగినట్లు నమ్మకూడదు. పురాణాదులలో కల్పించబడిన కథలు వాస్తవమైనవిగా నమ్మపనిలేదు. అవి యుక్తియుక్తముగా నీతిని విశదపరచగలందులకై చెప్పినట్టివేకాని నిజాలు కావు.

రక్షః ప్రభృతి ప్రమేయము అనే వ్యాసంలో రాక్షసులు, పిశాచములు, భూతములు, దయ్యములు యివి లేవు, వుండవు, కనపడవు. ఈ నమ్మకాలు అధార రహితములు. అవి వున్నవని భయపడి జ్వరములు పొందడం కద్దు. ఇందుకు వారి మనో వికారములు కారణమౌతూ వుండాలి. చనిపోయిన మనుషులు పిండము గ్రహిస్తారని గయలో ప్రత్యక్షంగా గ్రహిస్తారనేది కల్పితము. ఈ కథలన్నీ నమ్మకం పుట్టించడానికి చేసినవి. ఇండ్లలో రాళ్ళుపడే లాగున అసహ్యకరమైన వస్తువులు పడేలాగున పెట్టెలలో వస్తువులు మధ్యలో కాలిపోవడం యిటువంటివన్నీ ఆ యిండ్లలో నివసించే వారు ఖాళీచేసే విధంగా జరుపబడుతూ వుంటాయి. ఇవన్నీ కపట యత్నాలై వుండి శత్రువులు జరిగిస్తూ వుండేవే కాని నిజాలు కావు. వీరేశలింగం గారు యిటువంటి వాటిని ఎదుర్కొని నేరస్తుల్ని పట్టుకున్నారు కూడ. భూత వైద్యులు కూడా నమ్మతగిన వారు కారు. అభూత కల్పనలు చేసి బ్రతుకుతున్నవారే. మనుష్య శరీరములో రక్షశ్శరీరము ఎలాదూరుతుంది? ఆత్మ ప్రవేశిస్తుందనుకుంటే అంతకు ముందు ఒక ఆత్మవుండగా మరొక ఆత్మ ఎలా ప్రవేశిస్తుంది?

కొంతమంది భూతములు మొదలైనవి (దయ్యములు) ఆవహించినట్లుగా శ్లోకములు పద్యములు అంతకు మునుపు రానివి, చదువుతూ – శక్తికిమించిన పనులు సహజము కానివి చేయడము – జరిపిస్తూ వుంటారు. ఈ వికార చిహ్నములన్నీ కపటావేశము చేత వంచన బుద్ధి చేత జరిపిస్తూ వుంటారు. కాని సహజములు కావు అంటారు నాయుడు గారు. (ఒకప్పుడు కొడవటిగంటి కుటుంబరావుగారు యిటువంటివి వారి కుటుంబంలో జరిగి నట్లు, ఒక ఆమె పిన్నిగారో, వదినగారో పూనకం వచ్చినపుడు-దయ్యము శరీరము మీదికి వచ్చినపుడు-తనకు రాని భాషలో శ్లోకములు పద్యములు చదవడం, చాలా గాలి లోనికి పీల్చడం వంటి చేష్టలు చేసేదని ఆమెకు దయ్యము పట్టినదని నమ్మినట్లు చెప్పారు) దీని గురించి సరిగా నిర్ధారణ కాలేదు. తెలుసుకోవాలి.

జపములు మంత్రములు అధిష్ఠాన దేవతలు యీ తంత్రాల నన్నింటినీ త్రోసిపుచ్చుతూ యివి నమ్మదగినవి కావని తిరస్కరిస్తూ నాయుడుగారు రాశారు. మంత్రవేత్తలను భూతవేత్త లను పిలిచి తమ శత్రువుల మీద జపాలు హోమాలు చేసి ప్రయోగాలు జరిపించడము వుంది. ఇది అంతా మాయ, బూటకం. ఏమీ జరగకపోతే శత్రువులు మంత్ర ప్రయోగము కలవారిని తెచ్చినారని చెప్పుకోవడం కద్దు. ఇలాగే పాము మంత్రాలు, తేలు మంత్రాలు కూడా నమ్మదగినవి కావు. పాముకాటు సరిగా వేయక దిగిపోవడం వుంటుంది. కాని అది మంత్ర ప్రభావమని నమ్మింప చూస్తారు. బెణుకు మంత్రములు కూడా యిటువంటివే. కొందరు చెలిదికిన్ని, సర్పికిన్ని, మాదలకు మంత్రిస్తారు. రక్తం చెడిపోవడం వలన ఆ వ్యాధులు

కలుగుతాయి. ఔషధ సేవనము చేయడం వలన తగ్గుతవి. మంత్రముల వలన తగ్గినవని భ్రమ కలిగిస్తారు.

పరకాయ ప్రవేశము కథలలో బాగానే వుంటుంది చమత్కారంగా చదవటానికి. ఒక శరీరము వదలి మరొక శరీరములో ప్రవేశించడము అన్నది జరగదు. నమ్మరానిది. శంకరాచార్యులవారు మండన మిశ్రునితో వాదించి – తరువాత ఆయన భార్యతో వాదించ వలసి వచ్చినప్పుడు కళాశాస్త్రముల గురించి తెలియక కొంత సమయం కోరి – పరకాయ ప్రవేశంచేసి రాజు భార్యలని రమించి తద్వారా శాస్త్ర విషయములు వాదించినట్లు చెప్పే కథ అసంగతమని నమ్మదగినది కాదని నాయుడుగారు ఖండించి యున్నారు. ప్రపంచ స్వభావమునకు విరుద్ధములైన కార్యములు జరిగినట్లు పూర్వ గాథలలో చెప్పినా వాటిని నమ్మవలసిన పనిలేదని నాయుడుగారు చెప్పారు.

వేట సప్తవ్యసనాలలో ఒకటి అది బుద్ధిని పారబెట్టే స్వభావము కలది. పెద్ద మనుషులైన వారిని త్వరపడి ప్రభువులు అవమానించకూడదు. ఒకడు చేసిన తప్పిదం యొక్క ఫలం అంతా అనుభవించవలసి వస్తుందని పరీక్షన్మహారాజు, జనమేజయుల వృత్తాంతము తెలియ పరుస్తుంది. పరోక్షాది జ్ఞానప్రమేయం అనగా జరిగేవి జరగబొయ్యేవి చెప్పడం సాధ్యమా? ఎవరెవరి మనస్సులలో వుండే అభిప్రాయాలు కనిపెట్టడం వీలవుతుందా? ఈశ్వర విషయక జ్ఞానం కూడాకలిపి పరోక్షాదిజ్ఞానం క్రింద వస్తుంది.

దివ్య దృష్టి అనగా దైవ సంబంధమైన దృష్టి. ఇది కొందరకు వుంటుందా? సమస్తమైన సంగతులు కనిపెట్టడం ఎవరికీ సాధ్యం కాదు. మనుష్యులకెవరికీ అటువంటి అధికారం యివ్వబడలేదు.

దేవతోపాసన చేత ఏ మనిషి అయినా భూతభవిష్యత్ వర్తమానములు చెప్పగలుగుతాడా? అటువంటి శక్తి మనుష్యునకు వుండటం అసంభవం. దేవతోపాసకులు నమ్మికమీద అనగా విశ్వాసం మీద ఆధారపడతారేగాని ప్రత్యక్షముగా చేసి చూపించజాలరు! లోక విరుద్ధమయిన శక్తులు వుండజాలవు. ఆపదలోవున్న వారు దేవతోపాసకులను ప్రశ్నలడుగుతూ వుంటారు. చెప్పిన మీదట వారు తెలుసుకుని భోగట్టాలు యితరత్రా సేకరించి జవాబులు చెప్తూ వుంటారు. ఇదంతా దేవతానుగ్రహము మీద జరుగుతూ వుంటుందని దేవతోపాసకులు చెప్పే సంగతులు వాస్తవమైనవి కావు.

పూర్వులు అనుభవమునుబట్టి ఊహించి ఆయా శాస్త్రములను ఏర్పరచినారు. విద్యలు నేర్చుకునేవారు జ్యోతిశ్శాస్త్రములో సిద్ధాంత భాగము అభ్యసించవలసినదని నాయుడుగారు సూచించారు. జరగబోయేవి జ్యోతిశాస్త్రము యొక్క జాతక ముహూర్తభాగము వలన సాముద్రిక శాస్త్రము వలన తెలుసుకోవచ్చునని ప్రజలు నమ్ముతున్నారు. వీటి చేత అక్కడక్కడ చెప్పబడే సంగతుల చేత గుణదోషములను బట్టి ఫలములను ఊహించ వలసిందే. చాలా మటుకు ఫలితాలు వూహించి చెప్పేవే. ఈ జాతక గ్రంథాలు ఒకదానితో ఒకటి పొసగవు. అంగీకరింపవు. జ్యోతిష్కులు కూడా ఏకీభవించరు చాలా విషయములలో. ఈ ప్రపంచము యొక్క కార్యములన్నీ స్వభావముగానే కలుగుచున్నవి. వాటికవే ఏర్పడు చున్నవి అని కొందరంటున్నారు. కార్యము కారకుడు లేకుండా ఏర్పడజాలదు. అది

కారణమైన పరబ్రహ్మము చేతనే జగత్తు ఏర్పడుచున్నది. కొన్ని కార్యములు కృతకములు; మిగతావి దైవ నిర్మితములు.

ఈశ్వరుడు గుణరహితుడని కొందరు అంటున్నారు. ఈశ్వరుడు అగుణుడు (నిర్గుణుడు) అని వాడిక చెయ్యరాదని నాయుడుగారి మతము. మంత్రములను గురించి వ్రాస్తూ వాటిని స్మరించడం వల్లగాని జపించడం వలనగాని కిఫాయతు లేదని నాయుడుగారభిప్రాయం కాదు. కరణత్రయములోను అంతఃకరణమే ప్రధానమైయున్నది. ద్రోహచింత లేక నిర్మలంగా స్మరించిన భగవన్నామము వ్యర్థం కాదు. ''సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణంవ్రజ'' అన్నట్లు నిర్ణీతములైన కర్మములు ఫలప్రదములుగా నమ్మిక శ్రీ మజ్జగన్నాధ మేకం వ్రజ – జగన్నాయకుణ్ణే శరణు పొందమని చెప్పారు.

ముద్దు నరసింహంగారి హితసూచనిలో వారు ఏమి చెప్పారన్నది సూక్ష్మంగా వివరించాము. సత్త్వ గుణాత్మకమైన రచనలు రావాలని ఆయన ఆశించారు. ఆయన భావాలు చాలా ఆధునికమైనవి అని అంతాగ్రహించాలి. 1853 నుంచి 1991 వరకు మన సమాజ పరిణామం వూహిస్తే భావాలలోను చదువుల లక్ష్యాలలోను మనం యింకా నాయుడుగారి ఆలోచనలను కొన్ని సందర్భాలలో అందుకోవలసి వుంది. మనం వచనము అని యిప్పుడు అంటున్నది వారు వాక్యము అన్నారు. ఆయన కాలంలో వచనాలు అంటే అర్థం వేరు. ప్రమేయం అంటే చర్చించదగ్గ విషయం అని వాడారు. నరసింహంగారు తలపెట్టిన కృషి యింకా మనం చెయ్యవలసి వుంది.

**1840ల నాటికే అనగా ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కంటెముందు ఆంధ్రదేశంలో పుట్టి, స్త్రీ పునర్వివాహం గురించి, స్త్రీ విద్యగురించి, మూఢ విశ్వాసాల నిర్మూలన గురించి, విజ్ఞానశాస్త్రాలధ్యయనం గురించి, వైద్యం గురించి, ఆధునికంగా ఆలోచించి తపించి ఆయన ఉద్దేశాలను హిత సూచినిగా మలచి ఆంధ్ర ప్రజలకందించిన నాయుడుగారు జాతికి తొలి వెలుగు రేఖలందించిన జ్ఞాన భాస్కరుడు. పులిస్టాపులు, కామాలు లేని తెలుగు వ్యావహారిక వచనమందించిన తొలి తెలుగు వచన రయిత నాయనింగారు.**

# కల్పనలో కనుమరుగవుతున్న శకుంతల

'సాహిత్య బ్రహ్మ'
డా॥ వి.వి.యల్. నరసింహారావు

శకుంతల!

అమాయికమైన స్త్రీ సౌందర్యానికి ఆ పేరు మారు పేరు.

భర్తృవంచిత అయిన భార్య దౌర్భాగ్యానికి ఆ మూర్తి ప్రతిరూపం.

విధి వంచిత అయిన వెలది దురదృష్టానికి ఆ పాత్ర జీవన్మూర్తి.

వ్యాసుడు సృష్టించినా, కాళిదాసు కల్పించినా, ఆ పాత్ర మానవ హృదయాల్లో ఎప్పటి కప్పుడు అపూర్వమైన ఆకర్షణమూ, సానుభూతినీ సంతరించుకొంటూనే వుంది.

'క్షణికోద్రేకాలకూ సుఖపారవశ్యాలకూ లోనైన స్త్రీ పురుషుల్లో పురుషధార్ష్ట్యానికి బలి పశువుగా మారేది నాడూ, నేడూ స్త్రీమాత్రమే' అనే సాధారణమైన సామాజిక నీతిని చాటి చెప్పే కథ శకుంతల గాథ.

వ్యాసుడీకథను సహజ సుందరంగా తీర్చిదిద్దాడు. సంస్కృత భారతం ఆదిపర్వంలో కౌరవ పాండవుల చంద్రవంశపు ఆనుపూర్వి చెప్పే చోట శకుంతలా దుష్యంతుల వృత్తాంతం ప్రసక్తమౌతుంది. కాళిందీత్రసులకు ఇలినుడూ, రథంతరీ ఇలినులకు దుష్యంతుడూ, శకుంతలా దుష్యంతులకు భరతుడూ జన్మిస్తారు. ఆ భరతుడు తన వంశంలోని రాజులందరికీ వంశకర్త కావటంవల్ల శకుంతలా దుష్యంతుల కథను వ్యాసుడు భారతోపక్రమంలో దాదాపు మూడు వందల శ్లోకాలలో వివరించాడు.

ఈ కథ ఆధారంగానే కాళిదాసు 'అభిజ్ఞాన శాకుంతలం' నాటకం రచించాడు. కాళిదాసుకు జగత్ప్రసిద్ధి ఆర్జించి పెట్టిన నాటకం ఇదే. వ్యాసుడు రచించిన పద్మపురాణంలోనూ శకుంతల కథ ఉంది. భారతంలో లేని అనేక కథాంశాలు పద్మపురాణంలో కనిపిస్తున్నాయి. 'ఒకే కవి ఒకే కథను ఇన్ని విధాలుగా చెపుతాడా?' అనే అనుమానం కలగక పోదు. కవి తన మనస్సులో కాలక్రమంగా వచ్చిన పరిణామం వల్ల భిన్నాంశాలు చేర్చవచ్చు. కాని వ్యాసుడు శకుంతల కథలో ఇటువంటి మార్పు చేర్పులు చేసినట్లు కనపడదు.

వ్యాసుని కథను కాళిదాసు నాటకీకరించటంలో పాత్రలను క్రొత్త కోణంలో దర్శించటానికి చేసిన ప్రయత్నం వల్లనే కథ అనూహ్యమైన, అసహజమైన మలుపులకు తిరిగిందనిపిస్తుంది.

దుష్యంతుడు శకుంతలను గాంధర్వవిధిని వివాహమాడి వెళ్ళిన తరువాత ఆమె దుష్యంతుణ్ణే తలచుకొంటూ పారవశ్యంలో ఉండగా అక్కడకు దుర్వాసుడు రావటం, ఆమె తనపట్ల నిర్లక్ష్యం చూపిందని ఎవరిని తలచుకొంటూ నిర్లక్ష్యం చూపిందో అతడామెను విస్మరిస్తాడని శపించటం, శకుంతల తప్పు తెలుసుకొని ప్రార్థించగా, దుష్యంతుడు ఆమెకు గుర్తుగా ఇచ్చిన

అంగుళీయకం చూచినప్పుడు అతనికి పూర్వస్మృతి కలుగుతుందని శాపమోక్షణం తెలపటం – ఇదంతా కాళిదాసు కల్పనే. దుర్వాసశ్శాప వృత్తాంతం ద్వారా కాళిదాసు శకుంతల కథలో విధి విన్యాసాన్ని ప్రవేశపెట్టాడు. దీనివల్ల దుష్యంతుని పాత్ర ధూర్తపాత్ర కాకుండా ఉత్తమ పాత్ర కావాలని కాళిదాసు కాంక్ష.

'మరి పద్మపురాణంలో దుర్వాసశ్శాప వృత్తాంతం ఉన్నది కదా!' అంటే ఆ పురాణంలో ఆ వృత్తాంతం కాళిదాసు నాటకం చూచి ఎవరూ బుద్ధి పూర్వకంగా ప్రవేశపెట్టి వుంటారని కూడా అభిజ్ఞులు ఏనాడో తీర్మానించారు.

కాకపోతే కాళిదాసు చేసిన కల్పనకు జాతక కథల్లో కట్టహరిజాత కథ. కొంత మూలమై యుంటుందేమో అనే అనుమానం లేకపోలేదు. ''కాశీ ప్రభువైన బ్రహ్మదత్తుడు వేటకుపోయి ఒక అందాల గాయని పాటవిని, ఆమెతో శృంగార క్రీడల్లో తేలి, తిరిగి కాశికి వెళ్ళేటప్పుడు ఆమెకొక అంగుళీయకాన్ని ఇస్తాడు. కొంత కాలానికి ఆమె కొడుకును కని రాజధానికిపోయి తమను ఏలుకోమంటుంది. అతడు నిరాకరించగా గుర్తుగా ఉంగరం చూపుతుంది. అయినా అతడు తిరస్కరిస్తాడు. అప్పుడామె 'నేను ఈ బిడ్డణ్ణి గాలిలో ఎగురవేస్తాను'. వీడు నీ కొడుకైతే క్రిందపడకుండా గాలిలోనే నిలిచివుంటాడు' అంటూ పసివాణ్ణి గాలిలోకి ఎగురవేస్తుంది. వాడు గాలిలోనే నిలిచి వుంటాడు. బ్రహ్మదత్తుడు ఆమె సత్యదీక్షకు ముగ్ధుడై ఆమెను, బిడ్డనూ స్వీకరిస్తాడు.'' అంగుళీయక ప్రస్తావన లేకపోతే ఈ కథ వ్యాసుని కథకు దగ్గరగానే ఉన్నట్లు కనిపిస్తుంది. కాళిదాసు దుర్వాసశ్శాప వృత్తాంతం ద్వారా ప్రవేశపెట్టిన 'విధి విలాసం' ఈ జాతక కథలోనూ లేదు. కనుక కాళిదాసు దీన్ని అనుసరించాడనటానికే అవకాశం లేదు.

మానవ స్వభావంలో సన్నిహితమై వుండే మంచి చెడుగులను యథాతథంగా చూపి, తప్పులను సరిదిద్దుకొనే అవకాశం మానవుడి కివ్వటం ద్వారానే మానవ ప్రకృతి సహజ లక్షణం స్పష్టపడుతుంది.

దుష్యంతుడు చేసింది తప్పు. తాను రాజధానికి పోగానే శకుంతలను తన దగ్గరకు రప్పించుకొనే ప్రయత్నం చేసి వుండాల్సింది. చెయ్యలేదు. ఆమె స్వయంగా బిడ్డతో సహా వచ్చినప్పుడైనా పొరపాటు తెలుసుకొని పశ్చాత్తాపంతో స్వీకరించి వుండాల్సింది. 'నీవు నా భార్యవే కావు పొ'మ్మని నిరాకరించటం వల్ల తనవల్ల ఆమెకు పుట్టిన కొడుకును తన కొడుకు కాడనటం, మొదలైన వన్నీ ధూర్త లక్షణాలే కాని సాధువర్తన క్రిందికి రావు. వ్యాసుడు దుష్యంతుణ్ణినే సహజ ధూర్త లక్షణాలున్న వాణ్ణిగానే చూపి, అతనికి తప్పుదిద్దుకునే అవకాశం కూడా కల్పించాడు. కాళిదాసు దుష్యంతుడు దుర్వాసుని శాపంవల్ల శకుంతలను మర్చిపోయాడే కాని, లేకపోతే అతడు సహజంగా సజ్జనుడేనని అతన్ని కాపాడటానికి ప్రయత్నించినట్లు స్పష్టపడుతుంది.

వాల్మీకి రామాయణంలో అహల్య ఇంద్రునితో సమాగమం పొందినా ఆమెను మహాపతివ్రతగానే చిత్రించాలని తరువాతి కాలం వారు చాలా ప్రయత్నించారు. కాని వాల్మీకి మాత్రం అహల్య తప్పును తప్పుగానే పేర్కొన్నాడు. ''మతించకార దుర్మేధా దేవరాజ కుతూహలాత్'' అంటూ 'ఇంద్రునిపట్ల ఆసక్తితోనే అహల్య దుర్బుద్ధితో వర్తించిం'దని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాడు. అహల్య పాతివ్రత్యానికి ఎక్కడ భంగం కలుగుతుందోనని అసహజమైన మార్గాల్లో కథను వాల్మీకి మలుపులు తిప్పటానికి ప్రయత్నించలేదు.

వ్యాసుని దుష్యంతుడు కూడా తెలిసీ తెలిసీ శకుంతలను నిరాకరించటం ఆ పాత్ర సహజత్వాన్ని కాపాడుతుంది. సభకు వచ్చి శకుంతల చెప్పిందంతా విని శకుంతలతో దుష్యంతుడంటాడు. ''నిర్దయురాలైన రంకుటాలు – మేనక – నీతల్లి; నీవూ ఆమెలాగే ప్రవర్తిస్తున్నావు'' వ్యాసుని మాటలలోనే చెపితే – మేనకా నిరనుక్రోశా బంధకీ జననీ తవ, తయో రపత్యం కస్మాత్ త్వం పుంశ్చలీవ ప్రభాషసే''

ఈ మాటలు విన్న శకుంతల ఇక ఉండ పట్టలేక పోయింది. స్త్రీకి అంతకంటే అవమానకరమైన సన్నివేశం మరొకటేముంటుంది? ఆమె కళ్ళు కెంపులు గక్కాయి. పెదాలు ప్రకంపించి పోతున్నాయి. కడగంటి చూపుల్తోనే దుష్యంతుణ్ణి దహించి వేద్దామా? అన్నంత కోపం వచ్చింది. అటువంటి చూపుల్తోనే రాజును తీక్షంగా చూచింది; అడ్డంగా చూచింది.

''సంరభా మర్ష తామ్రాక్షీ స్ఫురమాణోష్ఠ సంపుటా
కటాక్షై ర్నిర్దహం తీవ తిర్య గ్రాజాన మైక్షత''.

విశ్వామిత్రుని రక్తం తనలో ప్రవర్తిస్తున్న రాజసికమూర్తిగా కనిపిస్తుంది వ్యాసుని శకుంతల. అనేక శ్రుతిసూక్తులతో రాజును ప్రబోధించేందుకు ప్రయత్నిస్తుంది. రాజు వినడు. ఇక లాభంలేదని శకుంతల వెనుతిరిగి పోబోయే స్థితిలో ఆకాశవాణి సత్యావాక్కు వినిపిస్తుంది. జనమంతా నిజం తెలుసుకుంటారు. అందాకా వేచివుంటాడు వ్యాసుని దుష్యంతుడు. జన సమ్మతితో శకుంతలనూ, పుత్రుణ్ణీ స్వీకరిస్తాడు. లోక న్యాయం ఆగమ న్యాయానికి అనుబద్ధ మౌతుంది. ఇది వ్యాసుని తీర్పు.

శకుంతల కణ్వుని పెంపులో సాత్విక మూర్తిగా రూపొందినా దుష్యంతుని చేత మహా సభలో దారుణంగా అవమానించబడినపుడు ఆమెలో జన్మసిద్ధంగా ప్రవహించే మేనకా విశ్వామిత్ర రాజసిక రక్తకాంతులు వెలికి విరజిమ్మినాయి. కణ్వుని సన్నిధిలో విన్న ఆగమసూక్తులు దుష్యంతునికి వినిపించినా అతడు మూర్ఖుడిలాగే ప్రవర్తించాడు. లోకన్యాయం ప్రకారం, 'దుష్యంతుడు ఆగంతుకంగా వచ్చిన అందమైన ఒక స్త్రీని బిడ్డతో సహా స్వీకరించటం' ధర్మ విరుద్ధ చర్య కావచ్చు. ఆ సందేహం నభోవాణి తీర్చి జనులకు సమాధాన బుద్ధి కలిగే వరకు దుష్యంతుడు ఓపిక పట్టి ఆ తరువాత ధర్మబద్ధంగా లోక సమ్మతంగా భార్యాపుత్రుల్ని స్వీకరించటం వ్యాస భారత కథలో ఆయువు పట్టైన అంశం.

కాళిదాసు కల్పించిన దుర్వాసశ్శాపరూపమైన విధి విలాసం, గర్భిణి అయిన శకుంతల మారీచాశ్రమంలో ఉండవలసి రావటం, అక్కడే భరతుడు పుట్టి పెరగటం, దుష్యంతుడు ఇంద్ర సన్నిధి నుండి హస్తినకు తిరిగి వస్తూ త్రోవలో మారీచాశ్రమంలో శకుంతలా భరతుల్ని చూచి పునః పశ్చాత్తాప దగ్ధుడై వారిరువుర్ని వెంట తీసుకొని రాజధానికి చేరుకోవటం – ఈ కథలో చాలా భాగం ఉత్తర రామాయణంలోని సీతారాముల్ని, కుశలవుల్ని జ్ఞప్తికి తెచ్చేదిగా కనిపిస్తుంది. సీతను వాల్మీకి తన ఆశ్రమంలోనే ఉంచి బిడ్డలను కన్న పిమ్మట ఆమెను రాముని కప్పగించాలని రామాయణ కథను కొనసాగించినట్లే – కాళిదాసు కూడా శకుంతల కథను కొనసాగించినట్లు తోస్తుంది. శకుంతలను సీత అంత ఉన్నత స్థానంలో నిలపాలని చేసిన ప్రయత్నంలా కనిపిస్తుంది.

ఎంత లోతుగా పోయి పరిశీలించినా కాళిదాసు పాత్ర చిత్రణలో మానవ సహజ లక్షణాల కంటే విధి ఆడించే నాటక నైపుణ్యం ఎక్కువగా కనిపిస్తుంది.

నాటకంగా అభిజ్ఞాన శాకుంతలానికి జగత్ప్రసిద్ధి ఉంది. సన్నివేశ కల్పన, సంభాషణ చతురత, ఉత్తరోత్తరం కథలో కలిగించే ఉత్కంఠ మొదలైన అపూర్వ నాటక శిల్ప విశేషాల చేత అది జగత్ప్రసిద్ధి నార్జించుకొంది. 1789లో దీన్ని విలియం జోన్స్ ఇంగ్లీషులోకి, 1791లో దీన్ని ఫార్స్టర్ జర్మన్ భాషలోకి– అనువదించటం, ఇది జర్మన్ సాహిత్యవేత్తలైన గెటే, షిల్లర్ మొదలైన వార్ని పారవశ్యంలో ముంచి ఎత్తటం క్రమంగా ఫ్రెంచి, ఇటాలియన్, రష్యన్ మొదలైన భాషల్లోకి కూడా అనువదించబడటం, ప్రాచీన గ్రీకు సాహిత్య స్థాయికి శకుంతల నాటకం ఎదిగి పోవటం – కాళిదాసు నాటక కళా వైదుష్యానికి ఎత్తిన విజయ కేతన మని చెప్పవచ్చు. రవీంద్రనాథ టాగూరు భావించినట్లు శకుంతల పాత్ర– షేక్స్పియర్ టెంపెస్టు నాటకంలోని నాయికా పాత్ర మిరాండాను మరపుకు తెచ్చేదిగా ఉండటంలో ఆశ్చర్యం లేదు.

భారతీయ సాహిత్యంలో వాల్మీకి వ్యాసులు సృష్టించిన రామాయణ భారత మహాకావ్యాలు ఆదర్శమూర్తులతోపాటు అతి సహజ మానవ మూర్తుల్ని ప్రత్యక్షం చేస్తాయి. మానవ స్వభావంలోని గుణ దోషాలను యథాతథంగా చూపటానికి ప్రయత్నిస్తాయి. మానవులు తమ మూర్తుల్నీ, స్వభావాల్నీ, గుణ దోషాల్నీ ఆ ఇతిహాస పాత్రల్లో చూచుకొని తమ తప్పులు తెలుసుకొని సన్మార్గ వర్తనులు కావటానికి ఎంతగానో ఆ మహా కావ్యాలు ఉపకరిస్తాయి. అనంతర కాలంలో రామాయణ భారత కథల్లోని ఏక దేశమైన వృత్తాంతాలు శ్రవ్యకావ్యాలుగా, దృశ్య కావ్యాలుగా అనేకములైన మార్పు చేర్పులకు లోనై కావ్యశిల్పం పేరుతో, రచనా శిల్పం పేరుతో, కథా కథన నైపుణ్యం పేరుతో కృతకమైన సన్నివేశాలతో, పాత్ర చిత్రణతో, రచనా విశేషంతో మానవ సహజ ప్రవృత్తికి సుదూరమైన కొత్త రూపు సంతరించుకొన్నాయి.

ఈ విధంగా క్రొత్త రూపు సంతరించుకొన్న పాత్రల్లో శకుంతల అతి ముఖ్యమైంది. విధి నడ్డుపెట్టుకొని ఉత్తమ రాజర్షిగా చెలామణి అయిన దుష్యంతుని పాత్ర అంతకంటే ముఖ్యమైంది. తప్పు చెయ్యని మనిషి మనిషిగా కనపడడు; దివ్యుడుగా కనిపిస్తాడు. తనవంటి మనిషిని చూచి, మనిషిలోని తప్పులు చూచి, తప్పు చెయ్యని మనిషిలా రూపొందటానికి మనిషి చూపే, ఉన్ముఖత – నేరుగా దివ్యత్వం సాధించి దివ్యుడుగా రూపొందటానికి చూపడు. ఆత్మ సదృశులపట్ల ఉండే సానుభూతి మనుషులకు అన్యులపట్ల ఉండదు. ఈ రహస్యం వాల్మీకి వ్యాసులకు తెలిసినంతగా అనంతర కవులకు తెలియదేమో అనిపిస్తుంది.

శకుంతల – వయసు పొంగు కణ్వుని పెంపులోని సాత్త్వికతను కూడా అతి శయించి, నాగరక సుందరుడైన దుష్యంతుని ఆకర్షణకులోనై చేసిన చీకటి తప్పు, ఆమె జీవితానికి తెచ్చిన చేటు స్త్రీలోకానికి కనువిప్పు కలిగించాలనే వ్యాసుడాపాత్రను లోకం ముందుంచాడు. దుష్యంతునిలో రాచరికపు ప్రమత్తతను, పురుష ధూర్తతను పైకెత్తి చూపి, తప్పుదిద్దుకొనే పశ్చాత్తప్తమూర్తిని చిత్రించాడు. ఏదైనా వంచన అంటూ వుంటే అది బుద్ధిపూర్వకంగా దుష్యంతుడు చేసిందే కాని విధిప్రేరణవల్ల చేసింది కాదు. శకుంతలకు జరిగిన అన్యాయానికి తానే కారణం కాని విధి మాత్రం కాదు. శకుంతల భర్తృవంచిత; విధివంచిత కాదు.

ఈ కారణం వల్లనే కాళిదాసు శకుంతల కంటే వ్యాసుని శకుంతల లోకుల సానుభూతిని అధికంగా చూరగొంటుంది.

# విశ్వనాథవారితో మధురవాణి

– పురాణం సుబ్రమణ్య శర్మ

సత్యనారాయణగారు లీలామహల్‌కు వెళ్ళి 'టెన్ కమాండ్ మెంట్సు' ఇంగ్లీషు సినిమా చూసివస్తున్నారు. దారిలో విజయ టాకీస్ వద్ద ఒక మేదర స్త్రీ నులక మంచాలు అమ్ముతోంది. సత్యనారాయణగారు ఆగి రిక్షాదిగి 'ఎంత' అని ఆ మంచం బేరం చేశారు. ధర చెప్పింది. 'ఆగుతుందా' అని మళ్ళీ అడి గారు. ఆ వనిత 'చూసుకోండి అంది'. 'ఎందరెక్కినా ఆగుతుందా' అని అడిగారు. తల వూపింది. 'నువ్వూ నేనూ ఎక్కితే ఆగుతుందా' అని మళ్ళీ అడిగారు. ఆ మేదర వనితకి కవిసమ్రాట్ తెలియదు. ఏవో సహజమైన బండబూతులు తిట్టింది. సత్యనారాయణగారు నవ్వుకుంటూ రిక్షాఎక్కి పోనియ్ అన్నారు.

మధురవాణి: ఇదేమి అలవాటు? అదేవిటి సిగరెట్ కాలుస్తున్నారు కవి సమ్–రాట్.

విశ్వనాథ : రోజూ ఏదో ఒక చిలిపి పనిచేసి ఎవరిచేతనైనా చివాట్లు తినకపోతే నాకు నిద్రపట్టదు. ఇంగ్లీషు సినిమాలు చూడటానికి వెళ్ళినప్పుడు రాములు కోట్లో రెండు మూడు కారా కిళ్ళీలు, అప్పుడప్పుడు సరదాకి సిగరెట్ వూదాల్సిందే?

మధురవాణి: గిరీశం చుట్ట కాలిస్తే మీరు సిగరెట్. అన్నట్లు మీరెప్పుడైనా కన్యాశుల్కంలో వేషం వేశారా?

విశ్వనాథ : ఒకప్పుడు 1932 – 36లలో విశ్వనాథ సత్యనారాయణ అనే నిరుద్యోగి వుండేవాడు. గుంటూరులోనూ విజయవాడ లోనూ దొరికినపుడు ఉద్యోగాలు చేస్తూ వుండే వాడిని. ఆ రోజుల్లో రామప్పంతులు వేసే వాడ్ని.

మధురవాణి: మీనాక్షి ఎవరు?

విశ్వనాథ : ఎర్రోజు మాధవాచార్యులు.

మధురవాణి: మా గురువుగారు గురజాడ గురించి మీ అభిప్రాయం?

విశ్వనాథ : Gurujada was a genius. He Produced a very great drama that caught the imagination of the English educated youth of his times and it came to Stay.

మధురవాణి: మీ కంటె గిరీశంగారు మాట్లాడుతూంటే దొరలు మాట్లాడుతున్నట్లుంటుంది యింగ్లీషు. ఇంతకీ ఏవంటారు?

విశ్వనాథ : కన్యాశుల్కం నాటకం కాదని నాటకమంటే తెలిసిన వాడు ఎవడైనా అంటాడు.

మధురవాణి: చిత్రం చిత్రం మహా విచిత్రం అన్నట్లు వుంటాయి మీ మాటలు. కన్యాశుల్కంలో వేషం వేశారు. కన్యాశుల్కం నాటకం కాదంటున్నారు మళ్ళీ.

విశ్వనాథ : కాని, యీ కాలానికి అప్పారావు పంతులు గారు వ్రాసిన కన్యాశుల్కం పనికి వస్తున్నది. నిజానికి పనికిరావడం లేదు కూడాను. ఎందుచేతనంటే ఆ పుస్తకంలో విమర్శింపబడ్డ సాంఘిక పరిస్థితులు ఇవాళ కొత్తగా లేవు. బాగా పాతబడి పోయినవి.

మధురవాణి: గురజాడ మహాకవి కాదంటారు?

విశ్వనాథ : అదోటా? కవే కాదంటూ వుంటే. ఆయనకు ఉన్న శక్తి హాస్యరసం. రెండవది బ్రాహ్మణ సంఘంలో ఉన్న ఎందుకూ పనికిరాని వాళ్ళ గురించి వెక్కిరించటం.

మధురవాణి: Sri Gurajada Appa Rao heralded a new era in Telugu Literature. The era of Colloqialism అన్నారు ఒకప్పుడు. ఇంగ్లీషులో ఒకలా తెలుగులో ఒకలా ఉన్నాయేవిటి మీ అభిప్రాయాలు?

విశ్వనాథ : నన్ను నెఱుగ్రరో యీ తెల్గునాట్ర మీరు

విశ్వనాథ కులాంభోదివిధుని, బహువి
చిత్ర చిత్ర ధ్వని బహు విచ్ఛిత్తి మన్మ
హా కృతి ప్రణీత సత్యనారాయణ కవి.

మధురవాణి: మీరు వేయిపగడలు తెలుగులో వ్రాసి వుంటే బాగుండేది?

విశ్వనాథ : అంటే.

మధురవాణి: వ్యవహారిక భాషలో వ్రాయకుండా మీ కోసం మీరు పెంకెతనానికి సృష్టించుకున్న శైలిలో వ్రాశారేమి?

విశ్వనాథ : ఇప్పుడు నాగ్రాంధిక శైలితో నీకేమి పేచీ వచ్చింది? ఆ రోజులలో ఆంధ్ర దేశంలో పురుషుల కంటె స్త్రీలు ఎక్కువ చదివేవారు వేయిపడగలు. అది తెలుసా?

మధురవాణి: మీరు చెప్పిన చక్కని భావాలు కూడా మీరు ఉపయోగించిన భాష పాతదనం వలన మంచివి కూడా పనికి రానివనుకున్నారు జనం.

విశ్వనాథ : ఇదేదో పులిమీద పుట్రలా కొత్తగా వింటున్నాను. చెప్పు.

మధురవాణి: వృక్షసంపదను నేలకూల్చితే వర్షాలు పడవనే విషయాన్ని వృషన్నిధి — ఆదివటముల కథ ద్వారా చెప్పారు. ఇప్పుడు వాతావరణ సమతుల్యం, చెట్లు నాటండి అంటూ వన మహోత్సవాలు జరుపుతున్నారు ప్రభుత్వాలు. ఈ

మంచి విషయం యాభై ఏళ్ళ క్రితమే మీరు చెప్పారు. ప్రజల భాషలో చెప్పక పోవడం వలన–

విశ్వనాథ : చెప్పక పోవడం వలన –

మధురవాణి: విశ్వనాథ చాదస్త కల్పనగా కొట్టివేశారు. శ్రీశ్రీగారు మీరు వ్రాసిన గొడ్డు తెలుగులో రాస్తే విప్లవ కవిత్వం ఎవరూ చదివేవారు కాదు. మీరు సనాతనవాదులు కనుక అంతా ప్రగతికి వ్యతిరేకం అని తిరస్కరించి వుండవచ్చు.

విశ్వనాథ : వినాశనానికి కారణాలయ్యే ఆధునిక మార్పులను విమర్శిస్తే అసలు ఆధునికతనే విమర్శించాననుకున్నారు నా శత్రువులు.

మధురవాణి: మీకు వచ్చిన కీర్తి అంతా మీ శత్రువుల వల్లే వచ్చింది. పాత కొత్తల మేలుకలయిక కాలేకపోయారు మీరు.

విశ్వనాథ : సనాతన విలువలు ఆధారంగా జాతినిర్మాణం జరగాలి అన్నాను. అది భారతీయ పునరుజ్జీవన వాణి గనుక.

మధురవాణి: జమీందారీ వ్యవస్థ సనాతన మెలాగయింది. గణాచారి పునరుద్ధరింపబడాలా?

విశ్వనాథ : అది సాంకేతికము. నీకెట్టుల తెలియును?

మధురవాణి: సాంకేతికం కాదు, వల్లకాడు కాదు. ఈ గణాచరులు రేణుకలు చేతబడులతో తెలంగాణా అంతా అధ్వాన్నమయిపోయింది. మూఢ విశ్వాసాలు ప్రబలిపోయి ప్రజలు హిస్టీరియా లోపడి కొట్టు కొంటున్నారు. అదంతా బలవంతపు వ్యభిచారంగా మారింది.

విశ్వనాథ : ఆచరణలో అన్నీ భ్రష్టమవుతాయి. దానికి నేనా బాధ్యుడ్ని.

మధురవాణి: నాటి మంచికి వస్తున్న మార్పులకి సమన్వయం చేయలేక పోయారు మీరు. మార్పులని వ్యతిరేకించటమే దేశభక్తిగా పెట్టుకొన్నారు చాదస్తంగా.

విశ్వనాథ : సమన్వయం మనల్ని అడగకుండానే జరుగుతుంది దానమ్మ కడుపు కాల. చెట్టూ చేమా యిదంతా మహా చైతన్య స్వరూపం. ఇది వైదిక భావన. ఆంగ్లేయులతో పోరాటం సాంస్కృతిక రంగంలో ప్రారంభించింది నేను. అందుచేత ప్రతి మార్పును అవస్యం వ్యతిరేకించాల్సింది గానే వుంది.

మధురవాణి: మీరు ఆనంద గజపతి కాలంలో వుండి వుండవలసింది. ఆ మహారాజు కొలువులో వుంటే –

విశ్వనాథ : వుంటే – అది ఆంగిలేయుల ధర్మరాజ్యము అన్నాడుగా మీ గురజాడ. నే నింగ్లీషు వాళ్ళని వ్యతిరేకించాను. అతను వాళ్ళని సమర్థించాడు. మీ రాజుగారి కొలువులోనే నెందుకుండాలి?

మధురవాణి: ఎందుకంటే మా గురువు గారిని అప్పుడు వాళ్ళు కూడా కవిగా గుర్తించలేదు కనుక. మిమ్మల్నయితే స్పష్టంగా గుర్తించ కలిగే వారు. మా మహారాజు గారంటే మాక్సు ముల్లర్ ఋగ్వేదం ప్రచురణకు ఆ రోజుల్లో లక్ష రూపాయలిచ్చిన మహాదాత.

విశ్వనాథ : మాక్సుముల్లర్ గురించబట్టే మన వేదాల పౌరుష్యం అంగీకరించ బడుతోందన్న మాట. దీన్ని నేను వ్యతిరేకించాను. హెర్బర్ట్ రీడ్ 'నో దైసెల్ఫ్' అన్నాడంటే అప్పో అతి ప్రాచీన సూత్రం చెప్పాడన్నారు. మన భగవాన్ రమణమహర్షి 'నిన్ను నీవు తెలుసుకో' అన్నాడంటే ఎవ్వరికీ పట్టలేదు. అదీ మన దురవస్థ.

మధురవాణి: వేణుగోపాలస్వామి గిరికకి ఆముదం దీపము చాలు. విద్యుద్దీపం బయటి వెలుగుకి ఆధునిక సంకేతం. మానవుడు ప్రాచీనమైన వెలుగును కోల్పోయి విద్యుత్తే వెలుగనుకుని పిచ్చివాడైనాడు అని రాశారు. ఏవిటీ అసందర్భపు రాతలు?

విశ్వనాథ : అందంతా సాకేంతికమైన గొడవ నీకెందుకు చెప్పు? నీ కళ్ళకు పరమఛాందస బ్రాహ్మణ ముండాకొడుకులా కనిపిస్తే కనిపించవచ్చు. కాని బ్రాహ్మీమయ మూర్తిని. నన్నయ్య తరువాత నా అంతవాడు పుట్టలేదు. మళ్లీ నా అంతవాడు యీ గడ్డమీద జన్మించడానికి ఎంతకాలం పడుతుందో?

మధురవాణి: ఏమి అహంకారం?

విశ్వనాథ : నీకు తెలియదు పిల్లా! అహంకారం లేకపోతే అణచివేస్తారు పాతాళానికి. భారతదేశ నాగరికత గ్రీసు దేశ నాగరికతకు అనుకరణ అనే వాదం ఇంగ్లీషు వాళ్ళు తెలివిగా లేవదీశారు. ఇది చాలా అసత్యవాదం. గ్రీసు నాగరికతలో భారతీయ నాగరికత ప్రభావం వుంది. మనుస్మృతి ప్రభావం ఈజిప్ట్, క్రెటె, సుమేరియా, ఇరాన్, బాబిలోన్, రోమ్ మొదలైన అన్ని దేశాలమీద వుంది. ఇవన్నీ నేను వేయిపడగలు రాయడానికి ఆవిర్భావ హేతువులు.

మధురవాణి: మీకు రంగనాయకమ్మకూ ఏవిటి గొడవ?

విశ్వనాథ : ఆయనకు తగని బ్రాహ్మణ ద్వేషం. రామాయణ విషవృక్షమని రాసింది. కమ్యూనిస్టులంతా తెగపొగిడారామెను. శ్రీశ్రీ కొడవటి గంటి కుటుంబరావులు ఎక్కేశారామెను. రామాయణం యిలా కాదు యిలా జరిగింది అని ఆమె పరపరా పుస్తకాలు రాసేసింది. తగిలించి తమాషా చూసే వెళ్ళెప్పుడూ వుంటారు కదా!

మధురవాణి: మీరామెకు సమాధానం రాశారా?

విశ్వనాథ : సమాధానం కాదు గాని ఓ నవల రాశాను జయశ్రీ అనే మాసపత్రికలో. అదే నా ఆఖరి నవల అచ్చు కాలేదు.

మధురవాణి: మీకూ కుటుంబరావుగారికీ పడదా?

విశ్వనాథ : అబ్బె అలాంటి దేమీ లేదు. పైగా నేను చందమామకు అభిమాన పాఠకుడ్ని. ముందుగా కొని చదవకపోతే నాకు నిద్ర పట్టేదికాదు. నేను నానా చెత్త చదువుతాను. అద్దెకు తెచ్చి ఎన్ని యింగ్లీషు నవల్లు చదివే వాడినో...

మధురవాణి: బెజవాడ కాలేజీలో పనిచేసినపుడు మీ జీతం ఎంత?

విశ్వనాథ : ఎంతా? నూట యాభై. ఆ రోజుల్లో అంతే శాలరీ. మా యింట్లో ఏడాదికి పదిహేను తద్దినాలు వచ్చేవి సుమారుగా. ప్రతి తద్దినం పెట్టాల్సిందే విధాయ కంగా. తద్దినానికి పదిహేను రూపాయలయేది. అయినా రోజులు వెళ్ళిపో యాయి.

మధురవాణి: అడివి బాపిరాజు గారు మీకు తెలుసా?

విశ్వనాథ : తెలుసా? వాడు మా బాపి బావ. కిన్నెరసానికి బొమ్మలు వేసింది వాడే. వీధిలో కనపడ్డ వాళ్ళందరినీ భోజనానికి పిలిచే వాడు దర్జాగా. ఇంట్లో చెప్పేవాడు కాదు. అతిథుల్ని తీసుకుని భోజనానికి తయారయే వాడు. అప్పుడుండేది వాడి పెళ్ళాం అవస్థ. ఇంట్లో చెప్పగుండా మమ్మల్నిందర్నీ ఓ యిరవై మందిని పిల్చేశాడు ఓసారి. అప్పుడు అన్నగారూ అంటూ నన్ను పిల్చి ఆవిడ యిబ్బంది చెప్పుకుంది. నేను చూస్తాలే నువ్వు కానియ్ అన్నా.

మధురవాణి: ఏం చేశారు?

విశ్వనాథ : నా రామాయణ కల్పవృక్షంలో కైకేయి వృత్తాంతం చదువుతూ వ్యాఖ్యానిస్తూ సర్వం మరిపించా.

మధురవాణి: ఇంతలో ఆవిడ వంటా పూర్తయి వుంటుంది. రామాయణం మీరు ఒకందుకు రాస్తే అది మరొకందుకు పనికివచ్చింది. అవును. మిమ్మల్ని కవిసామ్రాట్ అని ఎవరన్నారు మొట్ట మొదట?

విశ్వనాథ : శ్రీ భావరాజు నరసింహారావు గారి ఆధ్వర్యంలో బందరు సారస్వత మండలి వారు. మా గురువు గారు నా గురించేమన్నారో నీకు తెలుసా? విను.

నా మార్గంబును గాదు వీనిదరయన్ నాతాత ముత్తాతలం
దేమార్గంబును గాదు మార్గమెదియో యింకొక్కడట్లేటచే
సామాన్యుండనరాదు వీని; కవితా సమ్రాట్టు మా హేతువై
యీ మచ్ఛిష్యుని దావరించినది నేనెంతే ముదంబందగన్.

మధురవాణి: జాషువా గార్ని గూర్చి మీరేమంటారు?

విశ్వనాథ : ఏమంటాను. జాషువా వలె తెలుగు నుడికారంతో రచన నాకు కూడా సాధ్యం కాదు. నిజమే.

మధురవాణి: శ్రీశ్రీ గురించి ఏమంటారు?

విశ్వనాథ : ఈనాడు మహాకవి అని చెప్పదగిన వాడు యీయనే. వీడమ్మ కడుపు మాడ ఏమిరాశాడు 'కవితా ఓ కవితా' అంటూ. వాడి కమ్యూనిజం నాకు గిట్టదనుకో.

(ఇంతలో ఎవరో వచ్చి తిరపతి ప్రసాదం అని లడ్డూ చేతిలో బెట్టి పోతారు నమస్కరించి)

మధురవాణి: నాకు పెట్టకుండా అంతా మీరే తినేస్తున్నారే?

విశ్వనాథ : తినేశానే – ఏం చెయ్యను. వీడమ్మకడుపు మాడ వీడు వూరంతా అప్పులు చేస్తాడు. నా దగ్గరి కూడా – వుంటే లేదనను. ఏడాదికి రెండు మూడు సార్లు తిరపతి పోయొస్తాడు? అక్కడే ముంది? వీడి బొంద – వూళ్ళో అందర్నీ వీడు గోరుగుతాడు. వీడ్ని తిరపతిలో వాడు గోరుగుతాడు.

మధురవాణి: మీకు తిరపతి వేంకటేశ్వరస్వామి అంటే పడదా?

వశ్వనాథ : చంపావ్ ఫో. అస్తమానం బుడుంగు బడుంగున అప్పులు చేసి తిరపతి పోవడం. అక్కడ బోడ్లు కర్చు. ఇదో పిచ్చి వెర్రీను. అప్పులు చేసి వూళ్ళో వాళ్ళని ముంచి తిరపతి వెళ్లకపోతే నేం? వుండు. (వెళ్ళి వాళ్ళని అడిగి మరో లడ్డుతెచ్చి మధురవాణి కిస్తాడు) తిను. నాకు మొదట్నుంచీ తీపి సరుకు యిష్టం లేదు. కారపు వస్తువులంటే పడిచస్తా – నా జీవితంలో ట్రాజెడీ ఏవిటో తెలుసా?

మధురవాణి: చెప్పండి.

విశ్వనాథ : బందరులో రెండు తినుబండారములు కలవు. ఆంధ్రదేశములో మహాప్రసిద్ధి పొందినవి. ఒకటి బందరు తొక్కుడు లడ్డు. దీనిని ఢిల్లీలో లక్నోలో రావల్పిండిలో నున్న యాంధ్రులు కూడ తెప్పించుకు తిందురు. దీని నెరిగిన వారు అమెరికా కాని, లండను కాని వెళ్ళినచో కొని తీసికొని పోదురు. అయినను దానిమీద నాకంత యిష్టము లేదు. నాకు కారపు వస్తువుల మీద నిష్టము. ఆ రెండవ వస్తువు కారపు వస్తువు. అందులో కారముండదు. కారమును నంజుకొని తినవలయును. దాని పేరు పునుకులు. పెసరపునుకులు. వాని రుచి చెప్పుటకు వీలులేదు. అందులో పచ్చిమిరపకాయల కారము నంజుకొని తిన్నచో స్వర్గానికి బెత్తెడెడము కాదు. స్వర్గానికి పైన బెత్తెడు.

మధురవాణి: చెప్పకండి. నేనాగ లేను.

విశ్వనాథ : పొద్దుటి పూట యివి తినని వాడు బందరులో అణాకు గతిలేని వాడు. అణా చెల్లగా అణా. నీవు పావలా పునుకులు తిన్నచో కనీసము వారము దినములు నీకాకలి కాదు. పునుకులు తినుట ఆకలి కొరకు కాదు వట్టి రుచి కొరకు.

మధురవాణి: ఇప్పుడు వెళ్దామా?

విశ్వనాథ : శ్రీ ముట్నూరి కృష్ణారావుగారంతటి ఎడిటర్ చాటుగా వానిని తెప్పించుకొని తినుట నేనెరుగుదును. నేను రెండేండ్లు అవి తిని నా ఆరోగ్యం పాడు చేసుకొన్నాను. ఇంతకీ ట్రాజిడీ ఏవిటంటే – నా దగ్గర డబ్బులు లేనప్పుడు నాకు చచ్చేటంత ఆకలి. దరిద్రుడికి ఆకలెక్కువ అన్నట్లు. ఇప్పుడు డబ్బులికి తడుము కోనక్కర్లేదంటే జీర్ణశక్తి లేదు. తినలేను అరాయించుకోలేను. నాకు మొదట్నుంచీ అవీ యివీ చిరుతిళ్ళు తినడం మీద ధ్యాసెక్కువ. నాకున్నంత జిహ్వా చాపల్యం సృష్టిలో మరెవ్వరికీ వుండదేమో.

మధురవాణి: మీకు బందరులో పెసర పునుకులు ఎల్లాగో మాకు విశాఖపట్నం విజయనగ రాల్లో పుల్లట్లు అల్లాగ. పుల్లట్లు తినే రామశాస్త్రి రాజు – మహిషిరాస్త.

విశ్వనాథ : ఆరు సారా కథలు వ్రాసి సాహిత్యమునకు సారా రుచి యంటించిన వాడా?

మధురవాణి: అవును పులుసటుకులని మరొక భక్ష్య విశేషం వుంది. అది తింటేనే కన్యాశుల్కం రుచి తెలిసేది.

విశ్వనాథ : అప్పారావుగారి కిష్టం పులుసటుకులా?

మధురవాణి: కాదు కాదు. పులుసటుకులు వెంకటేశానికి. అప్పారావు పంతులుగారికి ద్రావిడుల యింట్లో కాల్చిన దిబ్బరొట్టె అంటే చాలా యిష్టం. చనిపోయే ముందు నారాయణదాసు గారింట్లో కాల్చిన దిబ్బరొట్టె తెప్పించుకుని తిన్నారు పంతులుగారు.

విశ్వనాథ : శ్రీ శ్రీ కేమిష్టం?

మధురవాణి: గరం గరం పొంగరాలు. రంగ రంగ పొంగరాలు. మీరు కిళ్ళీలు బాగా నముల్తారా?

విశ్వనాథ : నాకు రాగము సత్యనారాయణ అని ఒక స్నేహితుడుండే వాడు. అప్పుడు క్లాసుకి మానిటర్ ని నేను, చిన్న క్లాసులనించీ కూడా. తాను బడికి రాకపోయినా హాజరు వేయించుకోవచ్చును నాకు లంచం పెట్టి. కాపులు అనుకుంటా - వారు ధనవంతులు. ఒక యేడా రెండేండ్లా? నాలుగైదేండ్ల లంచము.

మధురవాణి: ఏవిటి?

విశ్వనాథ : సత్యనారాయణ నాకు తమలపాకు కిళ్లీలు లంచం పెట్టేవాడు. తర్వాత నా భార్య నేను నాల్గవ పారం చదువుతుండగా కాపురానికి వచ్చింది. తమలపాకులు కొనేవాడ్ని. తాంబూలం వాజీకరణం కదా!

మధురవాణి: చదువుకునే రోజులలో మీ వేషం ఎలా వుండేది?

విశ్వనాథ : నీకు నవ్వు వస్తుంది. ఒక చొక్కా – చేతులకు మురుగులు – కాళ్లకు కడియాలు. నెత్తిమీది జుట్టు బండి గూడు కత్తిరింపు, జుట్టు ముడి వెనుక గిరజాలు, ముందు సన్నని గిరజాలు. ఇది నా వేసము.

మధురవాణి: కొంచెం యించు మించుగా పాండురంగ మహాత్మ్యం లోని నిగమశర్మలావుండే వారన్న మాట. (నవ్వు) మీకు చిన్నప్పుడు దయ్యాల భయం అదీ వుండేదా?

విశ్వనాథ : భూతములు మాయూరిలో నుండెడివి. ప్రయోగములు చేసెడి వారు కలరు. మా యింటి వెనుక రావిచెట్టు కలదు. దానిమీద దయ్యము లుండెడివి. మా యింటి వెనుక నొక యిల్లున్నది. ఆ గృహస్థు ప్రయోగములు చేయుట యందు ప్రవీణుడని ప్రసిద్ధి. దానికి సాక్ష్యములున్నవి. నేను ప్రత్యక్షముగా చూచినవి. నాకనుభవములోనున్నవి.

మధురవాణి: కన్యాశుల్కంలో మీరు రామప్పంతులు వేశారు కద. అసిరి గాడు పూజారి గవరయ్య అదంతా మీకనుభవమే. రామప్పంతులుకూ్కడా దయ్యాలంటే భయం.

విశ్వనాథ : గిరీశం తరవాత నిన్ను చేరదీసింది ఎవరు? వాడే కదా! కన్యాశుల్కంలో నీకు ఎవరంటే ఎక్కువిష్టం?

మధురవాణి: కరటకశాస్త్రి శిష్యుడు. ఎందుకంటే గొంతు మార్చివాడు నన్నే మాయచేశాడు.

విశ్వనాథ : నాకు నువ్వంటే యిష్టం. నిండు మనమ్ము నవ్య నవనీత సమానము–

మధురవాణి: ఆగండాగండి. మీ చిన్న కథల్లో మీరు చాలా మంచి పూలమొక్కల్నినాటారు. మీ రెక్కిన మెట్లు ఎవరూ అందుకోలేరు. ముఖ్యంగా మాక్సీ దుర్గంలో కుక్క, ఏమి సంబంధం, నీ ఋణం తీర్చుకున్నా చదివితే –

విశ్వనాథ : చదివితే –

మధురవాణి: అస్తమానూ వేయిపడగల్ని మాత్రమే పొగిడే వారు కళ్ళు తెరుచుకుంటారు. మీ నవలలన్నీ ఒక ఎత్తూ వాటి మీద మీ కథలు మరో ఎత్తూను.

విశ్వనాథ : ఐయామ్ బెటర్ దేన్ గురజాడ–

మధురవాణి: సృష్టిలో పరిచయాలు ఎందుకు కలుగుతాయి? అవి ఏ విధంగా పర్యవసిస్తాయి? చివరకి ఏమవుతుంది?

విశ్వనాథ : తన జీవితంతో ఏమీ సంబంధం లేకపోయినా ఏ విధంగా తన మనసుతో ఆడుకొన్నదో చిత్రంగా వుంటుంది. సామాన్యంగా కొన్ని కథలు 'ఏమి సంబంధం' లాటివి ఎవరు పడితే వారు వ్రాయలేరు. జననాంతర సౌహృదాని అన్నాడు కాళిదాసు.

మధురవాణి: వేయి పడగలు చివరలో చాలా చిన్న పిల్లకు కథా నాయకుడితో పెళ్ళి జరిపించారేమి? అదీ సాంకేతిక విషయమా?

విశ్వనాథ : కొందరి బుద్ధిలో అది పెండ్లి కానిచో, వయస్తారతమ్యము కింద గొప్ప చేయబడి – వివాహమన్నచో తప్పుగా పరిగణింపబడుచున్నది. ఇది యాధునికుల నాగరికతా సంపత్తి.

మధురవాణి: గురువుగారూ బద్దన్న సేనానిలో మీరు పంచము లకులేనివర్ణ ప్రతిష్ఠను యిచ్చి వాళ్ళకి బానిసత్వ వృత్తిని స్థాపించారంటున్నారు. అంటరాని తనాన్ని మహత్తర ఆదర్శంగా కీర్తించారంటున్నారు. పైగా ఆధునికులు చెప్పే ప్రేమ సిద్ధాంతాన్ని పంచమకుల సిద్ధాంతంగా వికృతీకరించారంటున్నారు. మీరేమంటారు?

విశ్వనాథ : ఆనాటి వ్యవస్థని యిప్పటి కళ్ళజోళ్ళతో చూస్తే అలాగే కనిపిస్తుంది. ఆ కాలంలో అంటరానితనం వుంది. దాన్ని బద్దన్న విశ్వసించి పాటిస్తానంటే మధ్యనన్నెందుకు తిట్టడం? ఎవరికేది వెతుక్కుంటే వారికది కనిపిస్తుంది. 12వ శతాబ్దపు ఆంధ్ర ప్రాంత రాజకీయాలు నీకు తెలుసా?

మధురవాణి: భారతీయ సంప్రదాయాన్నీ సంస్కృతినీ గాక మనుధర్మాన్ని మాత్రమే మీరు సమర్థించడానికి రచనలు చేశారని విరసం వారంటున్నారు?

విశ్వనాథ : వారా? వారు తుపాకీ గొట్టంలోంచి మాత్రమే విప్లవం వస్తుందని నమ్మే చైనా భక్తులు. మావో మా ఛైర్మన్ అని గంతులేసే వాళ్ళా వాళ్ళు దేశభక్తులే కారు. భారతీయ సంస్కృతి వారికి మింగుడు పడదు. పాకిస్తాన్‌తోను తమిళ టైగర్లతోనూ స్నేహం చేసి ఆయుధాలు తెచ్చుకునే వీళ్ళా ఏది సంప్రదాయమో ఏది భారతీయ సంస్కృతో కాదో చెప్పేది. వింటే ఎవరైనా నవ్వుతారు?

మధురవాణి: మీ దిఫాసిస్టు భావాలంటున్నారు. దిగ్రేటు విరసం కవులు?

విశ్వనాథ : పీరు సాయిబుకి గోకు లాష్టమి ఎప్పుడంటే అర్థం కానట్లు యీ విప్లవ కమ్యూనిస్టులకు ప్రాచీన భారతీయ సంస్కృతి మనుధర్మం ఎట్లా అర్థమవుతాయి?

మధురవాణి: వారు ఏ రకంగా చెప్పినా అవి కాలం చెల్లినవి, ఈ నాటికి వర్తించవు అని. మీరు ఫ్యూడల్ సాంఘిక సాంస్కృతిక శక్తుల్ని ఆదర్శీకరించి సాంప్రదాయక కుటుంబాలనించి వచ్చిన అనేకమంది యువపండిత కవుల్ని తప్పుడు ద్రోవకి మళ్ళించారంటున్నారు?

విశ్వనాథ: పోనీ వాళ్ళని సరైన దారికి మళ్ళించమను. నేను వద్దనలేదే? మన సంస్కృతి చాలా బలమైనది. దాని పునాదులు ఎక్కడ వున్నాయి భారతీయ జీవనంలో?

వాళ్ళంతా యిళ్ల దగ్గర ఫ్యూడల్ పద్ధతుల్నే అవలంబిస్తున్నారని ఆ. రా. రా. అన్నాయన కమ్యూనిస్టుల్ని వేళా కోళం చేశాడు. అయినా ఆ తుపాకీ గొట్టం గాళ్ళతో మనకెందుకు పోనిస్తూ.

మధురవాణి: నయా ఫ్యూడల్ విమర్శకులు బయల్దేరి విశ్వనాథ సాహిత్యాన్ని మళ్ళీ పైకెత్తి విరసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారంటారు. అది నిజమా?

విశ్వనాథ : వాళ్ళను చూసి అంతా హడిలిపోతున్నారని సాహిత్య నక్సలైట్లు అలా ప్రచారం చేసుకుంటూ వుంటారు. పైగా రివిజనిజంమీద పోరాటం విస్మరించావంటున్నారు.

మధురవాణి: మీరు బ్రాకెట్లాడే వారట గదా న్యూయార్క్ కాటన్, కర్లీ వీ కార్టూన్లు.....

విశ్వనాథ : అవును జూదం ఒక వ్యసనం. ఓపెనింగూ క్లోజింగూ ఆ చార్టు అంతే నా దగ్గరుండేది. నేనేవిటి కథక చక్రవర్తి శ్రీ పాదసుబ్రహ్మణ్యశాస్త్రి కూడా ఆడేవాడు.

మధురవాణి: మీకు విజయవాడలో శిలావిగ్రహం లేకపోవడం లోటే అనుకుంటాను.

విశ్వనాథ : నాకు విగ్రహాలెందుకు. నా పుస్తకాలున్నాయిగా. అవి చదువుకుని మంచి చెడ్డలు తర్కించుకుంటారు. నా పుస్తకాలున్నన్నాళ్ళు నేనుంటాను.

మధురవాణి: తెలుగుభాష వున్నంత కాలం మీరుంటారు. మీచేత తిట్టించు కోవడం ఓ సరదా. విశ్వనాథ తర్కం అని మీతోబాటు మీ తర్కం కూడా చిరంజీవి.

విశ్వనాథ : ''నా కవితన్ విశాల జషునా!
ఒక యౌచితి లేదు భాషలే
దాకృతి లేద, యూరక రసాత్మతనే
స్రవియించి పోదు....''

(వచ్చే సంచికలో వీరేశలింగంతో మధురవాణి)

# తాంత్రిక యోగం సుఖంగా మోక్షం యిస్తుందా?

డా॥ ఎన్. ఇన్నయ్య

నిండు జవ్వని పసికందు బుగ్గగిల్లితే వాడికేం తెలుస్తుంది. అందులోని మజా అన్నాడు. శ్రీనాథకవి. తాగితే వచ్చే మైకంలోని పారవశ్యత చూడకుండానే విమర్శిస్తే ఎలా అన్నాడు, ఉమర్ ఖయాంవంటి భారత యోగి.

మనకు మోక్ష మార్గాలు ఎన్నో వున్నాయి. క్రైస్తవులు చివరి తీర్పు వరకూ వేచి వుండాలి. ముస్లింలకూ దగ్గరదారులు లేవు. హిందువులు అలా కాదు. మోక్షాన్ని స్వయం కృషితో సాధించవచ్చని పతంజలి యోగం చెప్పింది.

అందులో తాంత్రిక యోగం అందంగా ఆకర్షణీయంగా సంప్రదాయబద్ధంగా వున్న తీరు గమనార్హం.

తాంత్రిక విద్య నేర్చే వారు రెండు రకాలు. దక్షిణ పంథా, వామాచార పంథా అనే యీ యిరువురికీ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేటంత విరోధం. దక్షిణాదిలో కేరళ దక్షిణ తాంత్రికాన్ని పాటిస్తుంది. ఇది ఆదిశంకరాచార్యులకు తెలిసిన విద్యేనట. ఉత్తరాదిలో బెంగాల్, అస్సాం, గుజరాత్, రాజస్థాన్‌లో చెదురుమదురుగానే వామాచార తంత్రయోగం మిగిలింది. తాంత్రిక ఆశ్రమాలపై పోలీసులు దాడిచేసి పట్టుకొని వ్యభిచార గృహాల తీరుగా వున్నాయని అక్కడి పనులు ఆపేశారు.

తాంత్రిక విద్యను అభ్యసించి ఆచరించే వారిలో బౌద్ధులు, జైనులు, హిందువులు ఉన్నారు. కొద్ది తేడాలున్నా వీరు పాటించే సంప్రదాయాలలో పోలిక వుంది.

తాంత్రిక విద్యలో కుల పట్టింపులు హిందువులు పాటిస్తారు. బ్రాహ్మణులు దక్షిణ మార్గాన్ని అనుసరిస్తారు. పురుషులు మాత్రమే తంత్రాన్ని పాటించి, తోడుగా ప్రతినిధిని స్వీకరించడం దక్షిణాచారం, శూద్రులకు గాయత్రి, లక్ష్మి, ఓం మంత్రాలు గురువు బోధించటం నిషేధం.

వామాచార పంథీలు తమ తాంత్రిక విద్యలో కులాన్ని పాటించరు. వీరు పంచమకారాలు స్వీకరిస్తారు. అంటే మాంసం, మత్స్యం, మద్యం, మగువ, మైధునం వుంటాయి. స్త్రీ తప్పనిసరిగా మోక్షసాధనకై తోడువుండాలి.

బౌద్ధంలోనూ స్త్రీ విధిగా సాధకుడికి తోడు వుండాలి.

హిందువులు స్త్రీని శక్తిగానూ పురుషుడిని సాధకుడు గానూ భావిస్తారు. బౌద్ధులు స్త్రీని ప్రజ్ఞగానూ, పురుషుడిని చైతన్యంగానూ చూస్తారు.

ఇంతకూ తాంత్రిక యోగంలో ఏం చేస్తారో తెలుసుకుందాం.

తాంత్రిక విద్యను అభ్యసించే వారు గురువువద్ద నేర్వాల్సిందే. ఎలాంటి మంత్రం చెప్పాల్సింది పరీక్ష అనంతరం గురువే నిర్ణయిస్తాడు. ఇందుకు గురుశిష్యుల అన్యోన్యత

అవసరం. ఎంపికచేసిన తరువాత తాంత్రికాన్ని పాటించే వారి విధులు స్థూలంగా యిలా వుంటాయి. వామచార రీతులు చూద్దాం.

## వామాచారం

సాధకుడు వేకువనే లేచి, సహస్ర దళకమల చక్రంపై ఆసీనుడై, గురుపూజ చేయాలి. గురు దంపతులకు నమస్కరించి, మంత్రాలు చదివి, ముద్రలు సమర్పిస్తాడు. బీజ మంత్రాన్ని వందమార్లు ఉచ్చరిస్తాడు. ఇష్ట దేవతారాధన చేస్తాడు. ధూపనైవేద్యం అర్పిస్తాడు. అప్పుడు ఆసనం (మంచం) దిగి, ఎడమ పాదం కింద పెడతాడు. అలా శుభ సూచకంగా దినకృత్యాలు ఆరంభించి దంతావధానంచేసి, స్నానం చేస్తూ ఆత్మతత్వస్వాహ, శివతత్వస్వాహ అంటూ నీటిపై త్రికోణమండలాన్ని గీస్తాడు. ఇష్ట దేవతల మూలమంత్రాన్ని కూడా అలాగే నీటిపై రాస్తాడు. పన్నెండు మార్లు ఆ మంత్రాన్ని పునరుశ్చరణ చేస్తాడు. భూత శుద్ధి నిమిత్తం నీటిని సూర్యుడికి అర్పిస్తాడు. సంధ్యవార్చి, పీఠారాధన చేసి, అంకుశముద్ర వేస్తాడు. శరీరంనుండి పాపాన్ని పారదోలడానికి మూల మంత్రం చదివి, సూర్య విమోచనకు అర్ఘ్యం సమర్పిస్తాడు.

ధేనుముద్రవేసి, గురు పత్నిని కొలుస్తాడు. ధ్యానం కొరకు ఆసన సాధన చేసి, కామరూప పీఠాన్ని ఆరాధిస్తాడు. సాధకుడు పద్మాసనుడై ధ్యానానికి ఉపక్రమిస్తాడు. అంతటితో భంగు సేవిస్తాడు. గంజాయితో తయారుచేసిన యీ మత్తుపానీయాన్ని విజయ అంటారు. గంటకు పైగా విజయ స్వీకారం పడుతుంది. త్రికోణ మండలంపై విజయపాత్రను వుంచి, మంత్రశుద్ధి చేసి, యిష్టదైవ ప్రాప్తి కోరి, బీజ మంత్రాన్ని 7 సార్లు ఉచ్చరిస్తాడు. విజయ పాత్రపై ముద్రలు వేస్తాడు. 3 సార్లు విజయపాత్రకు నొసలు ఆనించి తత్వముద్రలు వేస్తాడు. సరస్వతిని ఆరాధించి, కుండలిని శక్తిపై నిమగ్నమౌతాడు. ఈ కుండలిని శక్తి వెన్నెముక దిగువ భాగాన పృష్టానికి జననేంద్రియాలకు మధ్య వుంటుందట. ఆ శక్తిని క్రమేణాపైకి తెచ్చి మెదడుతో వినాళ గ్రంధికి చేర్చి తరువాత బ్రహ్మరంధ్రం ద్వారా ఆత్మ – పరమాత్మ విలీనానికి దారితీయాలి. కుండలిని పేర్కొనే యీ శక్తి వూహాజనితమే గాని కంటికి కనిపించదు. దీనిని లింగశరీరంగా భావిస్తారు. ఇది ఉపమానంగా స్వీకరించాలే గాని వాస్తవ రూపంగా కాదు. భంగు సేవించి పంచమకారాలు స్వీకరిస్తాడు. ఇవన్నీ ఉత్తేజకాలే. క్రమేణా అవి మైధునానికి దారితీయాలి. సాధకుడు ప్రతి మండలం వద్ద షడంగి ఆరాధన, కాలాన్ని పూజించడంతో పాటు తాబేలు (కచ్చప) ముద్రవేసి ఇష్ట దేవతారాధన, శ్రీ పాత్ర ఆరాధన చేస్తాడు. శ్లోకాలు జపిస్తూ సిద్ధి కోరతాడు. పూర్వార్థం ముగించే సరికి బాగా కైపెక్కి వుంటాడు. గనుక పెద్దగా అరుస్తూ శివమెక్కినట్లుగా, నాకాలు పెట్టిన చోట నా కన్నుపడిన వారు నాకు బానిస లౌతారంటాడు.

ఇది తాంత్రిక సాధనలో తొలి భాగం. అప్పటికే మాంసం, చేపలు తిని, మద్యం సేవించి, ముద్రలు వేసి, మగువను పిలవడానికి సిద్ధంగా వున్నాడన్న మాట. దక్షిణ పంథాను పాటించే వారు వీటన్నిటికీ బదులుగా ప్రతినిధిని ఏర్పరచుకొని, విమర్శ తప్పించుకున్నారు.

## ఉత్తరార్థం

వామాచార్యులు, ఎడమ వైపున స్త్రీ (శక్తిని)ని, దక్షిణపథం వారు ప్రతినిధిని కుడివైపున

కూర్చోబెట్టుకుంటారు. ఇరువురూ గ్రంధం పూసుకొని, చక్రాకారంలో గురుపూజ చేస్తారు. విజయ (భంగు) పాత్రను శక్తి అందిస్తుంటుంది. పూజారంభంలో శక్తి వేరే కూర్చుంటుంది. స్త్రీలు తర్పణం అర్పించడానికి అర్హులు కారట. శివుడు హృదయంలో తిష్ఠవేసినట్లు భావించి శ్రీవిద్య మంత్రంతో చక్రపూజ చేస్తాడు. ఆదిశంకరాచార్యుడు రాసినట్లు భావిస్తున్న సౌందర్యలహరి యీ శ్రీవిద్యకు మూలం. తర్పణం అనంతరం, దేహంలో అంగాంగాలను శుద్ధి చేస్తారు. సురదేవతలను, పంచమకారాలను ధ్యానిస్తారు. ఇలా సురాపానం చేస్తూ, నాలుక పైకి తెచ్చిన కుండలినిని సేవిస్తున్నట్లు సాధకుడు భావిస్తాడు. సాధకుడు శబ్దం చేయకుండా తాగాలి, తినాలి. వివాహితులు మితంగా సేవించాలి. పశు ప్రాయంగా విపరీతంగా తాగరాదు.

సాధకుడు మాత్రమే జపం చేస్తాడు. శక్తిచెవిలో బీజ మంత్రం చెబుతాడు. ఆమెకు స్నానం చేయించి శుద్ధి చేస్తాడు. సాధకుడు నాలుగు మకారాలు సేవిస్తుండగా, శక్తి తాంబూలం మాత్రమే తీసుకుంటుంది.

బీజ మంత్రాలు చదువుతూ సంభోగం చేస్తారు. సంభోగంలో హిందువులకు, బౌద్ధులకు తేడా వుంది. వూపిరి బిగబట్టి, శుక్లాన్ని పడనివ్వకుండా, మనస్సు కేంద్రీకరిస్తే ద్వైతం పోయి ఏకత్వం సిద్ధిస్తుందని బౌద్ధతాంత్రికులు చెప్పారు. ఇంద్రియాలను వశపరచుకొని అవి మనం చెప్పినట్లు నడచుకునేట్లు చేయాలి గనుక, శుక్లం పోవడం మంచిదని హిందూ తాంత్రికులు నమ్మారు.

బయట చూసే వారికి తాంత్రిక విద్య పారవశ్యతగా (Ecstary) కనిపిస్తుంది. ఆచరించే వారికి అంతర భావన తీరులో వుంటుందట (Enstary) ఎల్.ఎస్.డి, మరియానా, గంజాయి వంటివి స్వీకరిస్తే వచ్చే భావన తాత్కాలికమనీ, సాధన ద్వారా వచ్చే భావన తిష్ఠ వేస్తుందనీ చెబుతారు.

రామకృష్ణ పరమహంస ఒక భైరవి వద్ద తొలుత తాంత్రిక విద్య అభ్యసించారు. ఆయన ప్రవర్తన ఉన్మాదానికి చేరువులో వుండేదన్నారు.

తాంత్రిక విద్యను ఆర్య సమాజం ఖండించింది.

పతంజలి చెప్పిన చిత్తవృత్తి నిరోధాన్ని తాంత్రికులు పాటిస్తారు. యోగ సాధనకు వివిధ పద్ధతులు అనుసరించే అధికార భేదాన్ని హిందూ, బౌద్ధ గ్రంథాలు పేర్కొన్నవి. ఏది పాటించాలో గురువు నిర్ణయించి సాధకునికి చెబుతాడు.

తాంత్రికులు సంధ భాషను వాడతారు. అంటే రహస్య (Code) భాష. పైకి కనిపించే అర్థం వేరు. మూలానికి పోతే అర్థం ఇంకో తీరుగా వుంటుంది. వివాహితులు, పెళ్ళికాని వారు కూడా తాంత్రికానికి అర్హులే. శక్తిగా భార్యే వుండాలనేమీ లేదు.

బ్రాహ్మణ, క్షత్రియ స్త్రీలు వామాచారంలో పాల్గొనరు. ఇది శూద్రులకు పరిమితమట.

జలంధర (పంజాబ్), ఉద్దియాన (బెంగాల్) కామరూప (అస్సాం) పూర్ణగిరి పీఠాలు తాంత్రికులకు పవిత్రాలు, వీటి గురించి హిందూ, బౌద్ధ, జైనాలకు ఏకాభిప్రాయం వుంది.

తాంత్రిక విద్యను గురించి ఇండియా, టిబెట్, పాశ్చాత్య దేశాలలో పరిశోధించి రాసిన

వారున్నారు. ఎస్.బి. దాస్ గుప్త, హెచ్.పి. శాస్త్రి వినయ్ తోష్ భట్టా చార్య, పండిత్ గోపినాథ్ కవిరాజ్, విదుశేఖర భట్టాచార్య తమ తాంత్రిక రచనలలో వామాచారాన్ని తగ్గించి చెప్పారు. కలకత్తా హైకోర్టు న్యాయమూర్తిగా వున్న సర్ జాన్ వుడ్రోఫ్ తాంత్రికంపై 19వ శతాబ్దంలోనే చాలా రాశారు. బౌద్ధ తంత్రంపై ప్రొఫెసర్ జి. టుక్కి (Tucci) ప్రొఫెసర్ డి. స్నెల్ గ్రోవ్ ప్రమాణ రచనలు చేశారు. వజ్రాయనం గురించి హెచ్.వి. గుంతర్ (Guenther) రాశారు. ఇంకా మిర్చా ఎలియాడ్ (Mircea Eliade) రచనలు వున్నాయి. ఇవిగాక చౌక బారుగా గైడ్లు ఎన్నో బజార్లలో లభిస్తున్నాయి.

దీక్ష తీసుకున్న సాధకుడు తనకు వచ్చే కలల్ని గురించి గురువుకు చెప్పాలట. దీక్షకు ఫిబ్రవరి, మార్చి మంచిదట. వేసవి అనుకూలం కాదట. మంచి రోజులు, జాతకాలు పాటిస్తారు కూడా. దీక్ష స్వీకరించడానికి గురువు గృహం, తోట, నదీ తీరం, అడవి, కొండ దిగువ, మామిడి చెట్టు మంచి అనుకూల ప్రదేశాలన్నారు. దీక్షకు తగని ప్రాంతాలు ప్రత్యేకించి పేర్కొని, గంగ ఒడ్డు మరీ మంచి దన్నారు. అస్సాం, రాజస్థాన్, బెంగాల్, గుజరాత్‌లలో వున్న వామాచార తాంత్రిక ఆశ్రయాలపై దాడిచేసి మూసేయించారు.

తాంత్రికంలో వామచారులు సంభోగాన్ని యోగలయగా చూపి ఆచరించడం వలన చిక్కు వచ్చింది. సంభోగంలో శివసాన్నిధ్యం లేదా బ్రహ్మతాదాత్మ్యం వెంటనే ఒక్కసారికే జరుగదు గదా. కనుక సంభోగం చేస్తూ పోవాలి. ఎన్నాళ్లు చేస్తే మోక్షం వస్తుందో కాలనిర్ణయం లేదు కూడా. అదీ కథ.

తాంత్రిక మూల గ్రంథాలు ప్రమాణ పూరితంగా వున్నాయన్నాం గదా. క్రీ.శ. 690లో **హేవజ్ర తంత్రం,** క్రీ.శ. 1145లో బౌద్ధ తాంత్రిక గ్రంధం చతుష్పీఠ మంత్రం, మహాపీఠ పురాణం, కుబ్జక తంత్రం, నామోష్టోత్రాత్ర తంత్రం బృహన్నల తంత్రం, (12వ శతాబ్దం) జ్ఞానార్ణవతంత్రం (13వ శతాబ్ద), చండీ మంగళ, సత్ చక్రనిరూపణ, కాళికా తంత్రం, సాధన మాల మంత్రమహోదధి మొదలైనవి పేర్కొన దగినవి.

**సందభాష (రహస్యం)** తాంత్రికాన్ని ఇతరులు దూషించడానికి, తిరస్కరించడానికి వీరి భాష అర్థం చేసుకో పోవడం ప్రధాన కారణమంటారు. అసలిది ప్రమాణం కాదనే వారూ వున్నారు. ఉదాహరణకు సందభాష (Code language) ఏమిటో చూద్దాం.

మంత్రాయన లింగం శిష్య భగిని స్థాన మర్దనం, గురుమూర్ధిని పాదం దత్వపునర్జన్మనవిద్యతే. దీనికి మామూలు అర్థం చూస్తే జుగుప్స కలుగుతుంది.

తాంత్రికులు దీనికి రహస్యం విడమరచి చెప్పే అర్థం యిది. పృష్ఠ స్థానంలో వున్న శక్తిని సాధకుడు పూజించాలి. హృదయ స్థానంలో వున్న స్త్రీ శక్తిని ధ్యానించాలి. శిరస్సుపై భాగాన వున్న శక్తిపై దృష్టి కేంద్రీకరించాలి. అప్పుడు అంతర్భావన దశకు చేరతాడు.

కీ.శే. అగేహానంద భారతి రచనలు The Tantric Tradition, The light at the Center, Great Tradition and Little Traditions, Ochre Robe ఆధారంగా.

# ప్రేమ పురాణం

అన్నపురెడ్డి
వెంకటేశ్వరరెడ్డి

[పురాణం అంటే సమాజం అల్లిన కథ. సమాజం ఏర్పరచిన ''ప్రవర్తనా రీతి'' ఆచారం, సంప్రదాయం, మూస మనిషి తన అనుభవాలను ఈ మూసల ద్వారా దర్శించినప్పుడే అతడి ప్రవర్తనకు రుచి, రంగు–వాసన– అంటే అర్థం, ఏర్పడతాయి. సమాజం ఈ మూసలను శిలాశాసనాలుగా మారుస్తూనే, మారే తనతోపాటు వాటిని కాలానుగుణంగా మారుస్తుంది. పురాణాన్ని ఈ అర్థంలో చూసి ప్రేమ పురాణాన్ని అర్థం చేసుకోవాలి. – ఎడిటర్]

శ్రీకృష్ణుడు రుక్మిణిని కిడ్నాపు చేశాడంటోంది పురాణంసీత గారు. అయితే అందులో పిసరంత ప్రేమపాలు లేకపోలేదు. ఇక ఆ తరవాత రుక్మిణీ, కృష్ణులు భార్యాభర్తలే కాని ప్రేయసీప్రియులు కారు. కాని రామాయణంలో ప్రేమాయణం అసలేలేదు. వారిద్దరిని కట్టివేసినవి ''బాధ్యతలు – హక్కులు''. అందుకని వారి మధ్య ప్రణయజ్వాల ప్రజ్వరిల్ల లేదు. వారు ఆదర్శమైన భార్యాభర్తలు మాత్రమే. రాముడు భర్త పాత్రను పోషించాడే తప్ప ప్రియుడు కాలేకపోయాడు. సీత భార్య పాత్రను పోషించిందే తప్ప ప్రేయసి కాలేకపోయింది. అంతకంటే రాముడు ''భర్త'' ''రాజు'' పాత్రల మధ్య సంఘర్షణ వచ్చినప్పుడు తాను ''భర్తనన్న'' సంగతి విస్మరించి, ''రాజునన్న'' సంగతి మాత్రమే గుర్తు పెట్టుకొని సీతను అడవులకు సాగనంపాడు. సీత కోసం రాముడు చేసిన త్యాగం ఏముంది? కాకపోతే పరపురుషుడు ఎత్తుకుపోయిన భార్యను తిరిగి తెచ్చుకోలేకపోతే పురుషాహంకారం దెబ్బతిం టుందని, రావణునితో యుద్ధంచేసి తిరిగి సీతను తెచ్చుకొన్నాడు. (చారిత్రకంగా చూస్తే రామ – రావణ యుద్ధం ఆర్యులు ఆస్ట్రలాయిడ్ జాతుల (జాంబ వంతాదులు) సహాయంతో ద్రావిడులను జయించిన ఘట్టం)

చరిత్రలో మనకు అనార్కలీ సలీమ్‌ల, డ్యూక్ & విడ్సర్ డచెస్ ప్రేమ ఆదర్శప్రేమగా కనిపిస్తుంది. ప్రణయం కోసం వారు చేసిన త్యాగాలు జగద్విదితం. రాచరికం అక్కరలేదు. ప్రేయసి కావాలన్నాడు. ఈ రకమైన త్యాగం రాముడు చేయలేకపోయాడు.

కాలం మారుతూ ఉంటుంది. అంటే అర్థం మానవ సంబంధాలు మారుతూ ఉంటాయని మానవ సంబంధాలు మారుతూ ఉంటాయంటే సమాజం మార్పునకు తగ్గట్టు మూసలను తయారుచేస్తుంది. అలా మూసలను తయారు చేయలేకపోతే సంబంధాలు అర్థాన్ని కోల్పోయి గందరగోళానికి దారితీస్తుంది. మనిషి తనను తాను ఇతరులకు ''ఎరుక'' పరుచుకొనేది సంబంధాల ద్వారానే అలా ''ఎరుక'' పరచుకోలేకపోతే తానేమిటో తనకు తెలియని అర్థరాహిత్య స్థితి ఏర్పడుతుంది.

అయితే ఈనాటి మన సమాజం ఆధునిక ''విజ్ఞాన విదళనం'' (Knowledge Explo-scion) తో, సాంకేతికారకాలతో శరవేగంతో మారడంతో సమాజం కొత్త ప్రేమ పురాణాలను

తయారు చేయాలి. మారిన సంస్కృతి కనుగుణంగా అమ్మాయి – అబ్బాయిల ''మధుర శూన్యాల'' (Sweat nothings) కు రూపమివ్వడానికి, వారిద్దరిని ''అతక'' డానికి కొత్త ''జిగురు''ను తయారు చెయ్యాలి.

సాంప్రదాయికంగా ఇంటి పనులకే పరిమితమై అందులోనే భద్రత (Security) పొందిన స్త్రీ ప్రాక్ పారిశ్రామిక యుగంలో అదే భద్రతను ''ప్రేమకథ''లో చూసింది. ''ప్రేమ పురాణం'' ఒక ''జిగురు''గా పనిచేసింది. లైంగిక వాంఛను 'ప్రేమ' అనడానికి వీలుంటే, దానిని పురుషుడు అభివ్యక్తీకరించాలంటే, అతడు కొన్ని 'మూస'లను ఎంచుకోవాలి. ఈ 'మూస' ద్వారా స్త్రీకి పురుషుని మీద కొంతమేరకు నియంత్రణ (అదుపు) లభించింది. ఈ కారణంగా 'ప్రేమకథ'ను ''కాల్పనిక ఆదర్శ ప్రేమకథ'' (Romantic love Story) గా స్త్రీ మార్చివేసింది. దీని ప్రకారం, స్త్రీపట్ల ఆకర్షితుడైన పురుషుడు కేవలం తన లైంగిక వాంఛను తీర్చుకొంటే సరిపోదు. అతడు ఆమెకు దీర్ఘకాలం బద్ధుడై ఉండాలి. సంతానాన్ని సాకడానికి అతడు అంగీకరించాలి. ఈ ఏర్పాటులో స్త్రీకి ''పూర్వపు వంటింటి కుందేటి'' కంటే కొంత వెసులుబాటు వచ్చింది. కనుక ఈ కాల్పనిక ప్రేమ కథను స్త్రీ గానం చేసింది. దీనిని సజీవంగా ఉంచడానికి స్త్రీ ఎంతైనా చేసింది. ఉద్వేగాలను ఎలా అభినయించాలో ఆమె స్పెషలైజ్ చేసింది. మామూలుగా పురుషులు ''ఎండు వారిన కట్టె''లా మాటాడతారు. అయినా అతడు స్త్రీని కావాలనుకొంటే, కాల్పనిక ప్రేమకథలో తన పాత్రను నిర్వహించడానికి సరైన సమయంలో సరిగా మాటాడటం నేర్చుకొన్నాడు. ఏతా వాతా తేలిందేమంటే ఆడ–మగ ఇద్దరిమీద కాల్పనిక ప్రేమకథ శక్తి ప్రభావం విపరీతంగా పడింది. మనకు ఈ సమయంలో వచ్చిన కాల్పనిక ప్రేమ సాహిత్యం ఈ ప్రభావంతో వచ్చిందే. దిగుమతి చేసుకున్న సరుకే కొంతవరకు.

కాల్పనికయుగం నుంచి పారిశ్రామిక యుగంలోకి రంగం మారింది. పారిశ్రామికీకరణంలో స్త్రీ పాఠశాలకు వెళ్ళింది. చదువులు నేర్చింది, ఉద్యోగాలు చేస్తోంది, కర్మాగారానికి వెళ్ళింది. పెళ్ళై పిల్లల్నికన్న తరువాత కూడా ఉద్యోగం కొనసాగిస్తోంది. తన బ్యాంక్ బ్యాలెన్స్ తాను మెయిన్‌టేన్ చేస్తోంది. దీనితో పురుషుని మీద ఆలంబనం తగ్గిపోయింది. ఫలితంగా 'కాల్పనిక ప్రేమ పురాణం' తీరుతెన్నులు మారాయి. గర్భం ఎప్పుడు ధరించాలి? ఎలా ధరించాలి? అనే విషయాలపై ఆమే నిర్ణయం చేయగలుగుతోంది. సెక్స్ అనేది ఇప్పుడు వైయక్తిక శారీరక తృప్తి. ''వట్టి ప్రేమాభివ్యక్తీకరణం'' కాదు. ఈ మార్పులతో మొత్తం మీద పురుషుడు స్త్రీ ఔద్యోగిక జీవితంలో కేంద్ర స్థానంనుంచి అంచుమీదికి గెంటి వేయబడ్డాడు.

ద్వంద్వ వృత్తులు – పెళ్ళి ఉద్యోగం – స్త్రీకి మామూలైపోయింది. దీనితో భార్యాభర్తల సంబంధాలు మారాయి. గర్భధారణ ఇచ్ఛా పూర్వకం. పిల్లలు ఉమ్మడి ఆస్తి. వారి పెంపకం ఇద్దరి బాధ్యత. భార్యాభర్తల సంబంధం శాశ్వతం అయి తీరాలనే భావన మారింది. కావాలనుకొన్నప్పుడు త్రుంచి వేసుకోవచ్చు. వివాహం దస్తావేజులోనే ఈ నిబంధన వ్రాయబడుతోంది. స్త్రీ పురుషులిరువురికి పూర్తి స్వేచ్ఛ ఉండే సంబంధాలు రూపుదిద్దుకొంటున్నాయి.

ఫలితంగా కాల్పనిక ప్రణయ జ్వాలను అఖండంగా జ్వలింప జేయడానికి వత్తిని ఎగదోసిన స్త్రీ ఇప్పుడు దానిని కొడిగట్టించింది. 'ప్రేమ కథ' స్థానాన్ని 'వృత్తి కథ' (Career Story)

ఆక్రమించింది. అనురాగం, ప్రేమ, వాత్సల్యం మమకారాల అభివ్యక్తి ప్రవర్తనా రీతులు గందరగోళంలో పడ్డాయి.

'1984' అనే నవలలో జార్జి ఆర్వెల్ ఊహించినట్లు ప్రేమ మరణించింది.

కొన్ని సమాజాలలో ''ఒంటరిల'' (Singles) సంఖ్య (పెళ్ళి కాకుండా ఉండే వారి సంఖ్య) పెరిగిపోతోంది.

సెక్స్ కథలకు ప్రేమ కథలకు సంబంధం తెగిపోతుంది.

''ఒక రాత్రి బంధం'' (one night stand) లు పెరుగుతున్నాయి. మళ్ళీ వారిద్దరు ఈ జన్మలో ఎదురుపడి 'హలో' అనుకొనే సందర్భం రాకపోవచ్చు.

మారిన సంబంధాలలో 'గుండె తడి' ఆరిపోయింది. ఉద్వేగాలకు చోటులేదు. 'వ్యక్తి కథ' పెరిగింది. ''ప్రతిదీ నాదైన పద్ధతిలో చేశాను'', అని ఆధునికుడు చెప్పుకొంటున్నాడు ఫ్రాంక్ సినత్రే మాటల్లో చెప్పాలంటే 'గుండె ఒక పంపులాంటిది'' మాత్రమే. ''చంద్రుడు స్వయంప్రకాశం లేని గోళం'' మాత్రమే.

యీ పరిస్థితులలో మన 'ప్రేమ పురాణం' ఏ దారి తొక్కాలి? ప్రేమ పునర్జీవిస్తుందా?

ఆశా జీవులం గనుక 'ప్రేమ' పునరావృత మవుతుందని భావించాలి. స్త్రీ తన స్వాతంత్ర్యాన్ని ఎంతగా కోరినా, ఉద్యోగాన్ని ఎంతగా అభిమానించినా, సంతానాన్ని కావాలని చాలామంది స్త్రీలు కోరుతున్నారు. వారిని కుటుంబం ద్వారా మాత్రమే పెంచాలని గూడా కోరుకుంటున్నారు.

కనుక మన ప్రేమ పురాణం ''బిడ్డ – కుటుంబం ప్రేమకథతో'' పరిపూరకమవుతుందని ఆమె ఎదురుచూస్తోంది. మనమూ ఆమెతోపాటు AIDS భయంతోనైనా 'కుటుంబం' ప్రేమ పురాణం, పుంజుకొంటాయని ఆశిద్దాం. వాస్తవాలు వేరు. జీవితాలకు అర్థాలు కల్పించే ప్రతీకలు పురాణాలు – వేరు. కుండ మరుగుతోంది (Boiling pot) కనుక ఏ ప్రతీకలు, ఏ పురాణాలు, ఏ కథలు ఆవిష్కరింపబడతాయో మనం వేచి చూడవలసిందే.

ఇదే ధోరణిలో మనం ఇంకొంచెం ముందుకు పోయి ఆలోచిస్తే విభ్రాంతి కొలిపే సంఘటనలను మనం ఎదుర్కొంటాం. పిల్లలను పుట్టించడానికి – పుట్టించడం అనడం కంటే తయారు చేయడానికి అంటే బాగుంటుందేమో – ఇవాళ ఆడ – మగ ఏకశయ్యాగతులు కావలసిన పనిలేదు.

భర్త వీర్యంలో ఏ లోపం ఉన్నా పర పురుషుని వీర్యాన్ని గ్రహించ వీలవుతుంది. భర్త అనుమతితో. అంతే కాదు అసలు పెళ్ళిలంపటం లేకుండా తల్లి కాదలిస్తే, అంగట్లో వీర్యం గ్రహించి కావాలనుకొన్న రకం బిడ్డను – మంచి ఆటగాణ్ణి, మేధావిని – కనవచ్చు. దీని కోసం అమెరికాలాంటి దేశాల్లో ''వీర్య నిధులు'' (Sperm Banks) ఉన్నాయి. వారు అది ఎవరి వీర్యమో ఎవరికి తెలియనీయరు. రహస్యంగా ఉంచుతారు. పెళ్ళి లేకుండా, భర్త లేకుండా పిల్లల్ని కని సుఖంగా తృప్తిగా వున్న వాళ్ళు యూరపు దేశాలలో వున్నారు.

మరో విశేషం ఏమిటంటే, పిల్లల్ని నవమాసాలు మోసి కనడం బద్ధకం వేసినడబ్బున్న యిల్లాలు లేదా అలా కష్టపడడం వీలులేని వారు తన అండాన్ని, తన భర్త వీర్యాన్ని కలిపి ఫలదీకరణం చెందించి ఆ పిండాన్ని మరొక స్త్రీ గర్భాన్ని అద్దెకు తీసుకొని, ఆ గర్భంలో పెంచవచ్చు. డబ్బు అవసరమైన స్త్రీలు ఎంతో మంది తమ గర్భాలను ఆ విధంగా అద్దెకు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. నవమాసాలు ఈ అద్దె స్త్రీ మోసి కని అసలు తల్లిదండ్రులకు ఆ బిడ్డను అప్పగిస్తుంది. ఆ విధంగా కాంట్రాక్టు వ్రాసుకుని అడ్వాన్సులు యిచ్చిన వారున్నారు. కోర్టుకు వెళ్లిన కేసులున్నాయి.....

సరిగ్గా నా యీ వ్యాసం ఈ దశలో ఉండగా, నా సనాతన పండితమ్మన్య మిత్రుడు ఒకడు వచ్చి, ఈ వ్యాసాన్ని చదివాడు. చదివిన వాడు ఊరకుండక ఇలా అన్నాడు. ''మిత్రమా! ఏమిటిదంతా? నీవు ఆధునిక శాస్త్రజ్ఞులంతా ఏదో గొప్ప వాళ్ళనే భ్రమలో ఉన్నట్లున్నావు. ఇలాంటి అద్భుతాలను మన భారతీయులు ఏనాడో సాధించారు. నీవు వేద, పురాణేతిహాసాలు చదవక పోవడంవల్ల వచ్చిన చిక్కు ఇదంతా. చదివి ఉంటే ఇలా వ్రాయవు. అమెరికా అమెరికా అంటూ ఎగిరిపడవు.

''దశరథుడి పిల్లలు ఎలా పుట్టారనుకొన్నావు? దశరథుడు 60 వేల సంవత్సరాలు ముగ్గురు భార్యలతో కాపురం చేసినా పిల్లలు పుట్టలేదు. ఆ తరవాత యజ్ఞ ఫలం ముగ్గురు భార్యలు భుజించగా గర్భం దాల్చారు. ఇందులో ధర్మ సూక్ష్మం నీకు అర్థం కాలేదు. పాయసం ద్వారా విష్ణుదేవుని వీర్యం దానం చేయబడింది.

''మరో విషయం చూడు. నీవేదో ఈనాడు శోధననాళిక శిశువులు (Test–Tube Babies) అంటూ ఊరక డబ్బాలు గొడుతున్నావు. కౌరవుల ఉత్పత్తి నూరు కుండల్లో జరిగిందని నీకు తెలుసా? కుండలంటే ఏమిటనుకొన్నావు? ఈనాటి శోధన నాళికలే.

''మరో వీర్యదానం కథ చూడు. హనుమంతుడెలా పుట్టాడను కొన్నావు. అంజనాదేవి శివుని వీర్యాన్ని దోసిట పట్టి, గ్రహించి హనుమంతుణ్ణి కన్నది.

''నీకు మరో సంగతి తెలియదు. పిల్లన్ని కనడంలో మనవాళ్ళు మరో మెట్టు పైకి వెళ్ళారు. కర్ణుడెలా పుట్టాడంటావూ? కుంతి చెవులోంచి పుట్టాడు. ఏది చూద్దాం – శాస్త్రజ్ఞులను ఈ పని చేయమను'' అంటూ సవాలు విసిరాడు.

నేను అప్పుడు చిరునవ్వు నవ్వాను. దీనితో అతడికి ఒళ్ళు మండింది.

''ఏమిది, మరీ నీకు ఎగతాళిగా ఉంది. కావాలంటే వేదాలు చదువుకో. నీ పాశ్చాత్యుల పరిశోధనలను తలదన్నే పరిశోధనలు, నూతన కల్పనలు వాటిల్లో ఉన్నాయి. ఆటం బాంబుల, విమానాల, క్షిపణుల తయారీ గురించిన రహస్యాలన్నీ అందులోనే ఉన్నాయి. $E = MC^2$ గూడా అందులోదే. జర్మనీ వాడు వేదాలను ఎత్తుకుపోయి, వాటిని ఉపయోగించుకొని ఇవన్నీ కనిపెట్టేశాడు. ఈనాడు నీవు ఆధునిక నూతన కల్పనలు అంటున్న వీటిని మనవాళ్ళు ఎప్పుడో కనిపెట్టేశారు. ఇంకా ఇంత అజ్ఞానంలోఉన్నా వేమయ్యా! వేదాల్లో లేంది ఏముంది?'' అని ముగించాడు.

## Dying through eating the American way

The American diet puts new meaning into the expression "garbage in, garbage out": Americans consume too much prepared food and too much junk food which costs them heavily in health problems and in dollars, according to an article by Ian B. Durning in World Watch magazine, reports PTI.

He says: "The nation's insatiable appetite for prepared sweet, salty and fatty foods is ruining not only its health but also possibly its environment. Junk food leads to high blood pressure, heart disease, obesity and diabetes, while generating mountains of waste and absorbing surprising quantities of energy and materials.

By buying packaged food, the Department of Agriculture says, food processors, packagers, marketers and distributors take 75 cents from each dollar, leaving only 25 cents to farmers.

On the way to convenient food, health care has gone out of the window. People eat fewer potatoes and more French fries, less bread and more pastries, less chicken soup an more chicken nuggets.

Since 1960, sweetener consumption has exploded. The typical American ingests 48 pounds of high-fructose cornsyrup annually - most of it in soft drinks. All told, Americans consumed their body weight in sweeteners and salt last year.

Eating the American way bucks almost every nutitional recommendation. It is high in calories but low in fibre, high in fat but low in complex carbohydrates, high in salt but low in vitamins. The consequences stand out starkly in the country's leading causes of death-heart disease, stroke and cancer-all of which are strongly linked to diet.

Other life-threatening ailments, such as diabetes and high blood pressure, also commonly stem from poor eating habits.

MISIMI/మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 020

Postal Regd. No.H/SD/191



Communists of the World Unite,
We have nothing to Loose except Soviet Russia